హైదరాబాద్ వార్త

6 నుంచి 'ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక'

-14వారాలు.. ఒక్కో వారం ఒక్కో థీమ్‌తో కార్యక్రమం
-99 రోజులపాటు రిజల్ట్ ఓరియెంటెడ్‌గా అమలు
- మూడు కార్పొరేషన్ల ప్రత్యేక అధికారి జయేష్ రంజన్

సమావేశంలో మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి జయేష్‌రంజన్, జీహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్ తదితరులు

హైదరాబాద్, మార్చి 2,ప్రభాతవార్త:

99 రోజుల "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" ను జీహెచ్‌ఎంసి రిజల్ట్ ఓరియెంటెడ్ గా అమలు చేయాలనీ రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ప్రత్యేక అధికారి జయేష్ రంజన్ అధికారులకు సూచించారు. ఈమేరకు సోమవారం జీహెచ్‌ఎంసీ హెడ్ ఆఫీస్ లో ప్రత్యేక అధికారి అధ్యక్షతన మొట్టమొదటి జీహెచ్‌ఎంసీ కార్పొరేషన్ సమావేశం జరిగింది. గత జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ లో తీర్మానించిన 30 అంశాలపై చర్చించి జీహెచ్‌ఎంసీ కార్పొరేషన్ కమిటీ అమోదం తెలిపింది. అనంతరం జయేష్ రంజన్ మార్చి 6 నుంచి జూన్ 12 వరకు 99 రోజుల ప్రణాళిక పై అధికారులకు దిశా నిర్దేశం చేశారు.14 వారాల పాటు జరగనున్న ఈ కార్యక్రమం ఒక్కో వారం ఒక్కో థీమ్ తో జరగనుందన్నారు. పారిశుద్ధం తో మొదటి వారం ప్రారంభమై విద్య, వైద్యం, మహిళా, రైతు, యువత, పర్యావరణం తదితర థీమ్ లతో జరగనుందన్నారు. మొదటి వారం పారిశుద్ధం పేరుతో జరిగే కార్యక్రమంలో గార్బేజ్ వల్న రబుల్ పాయింట్‌ల పై ప్రత్యేక దృష్టి సారించి తొలగించాలన్నారు. ఇన్ఫార్మేతన చెత్తను వేసే వారిపై జరిమానాలు విధించడం, ఈ - వేస్ట్ సేకరణ, చెరువులు, సరస్సులలో ఎస్‌హెచ్‌జిలు , ఎన్ఎస్ఎస్ వాలంటీర్ ల సహకారంతో గార్బేజ్ తొలగించడం, టెక్స్‌టైల్ వేస్ట్ ను సేకరించడం వంటి కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో ప్రభావంతంగా చేపట్టాలన్నారు. యూత్ వీక్ లో యువత లో నైపుణ్యాల అభివృద్ధి, యాంటీ డ్రగ్ చైతన్య కార్యక్రమాలను చేపట్టాలన్నారు. రెండు రోజుల్లో సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ జీహెచ్‌ఎంసీకి చెందిన అస్సెట్‌లు, లయబిలిటీ మూడు కార్పొరేషన్ లకు పంపిణీ చేసే ప్రక్రియను పూర్తిచేసి రిపోర్టు అందించనుందని జయేష్ రంజన్ తెలిపారు. ఈసందర్భంగా స్టాండింగ్ కమిటీలో ఓవైసీ జంక్షన్ ఫ్లైఓవర్ నుండి సంతోషినగర్ వైపు లెఫ్ట్ ఆర్మ్ డౌన్ ర్యాంప్ నిర్మాణానికి రోడ్డు అభివృద్ధి ప్రణాళిక ఆమోదం,రసూల్‌పురా జంక్షన్ వద్ద 4 లేన్ యూనీడైరెక్షనల్ రోడ్డు నిర్మాణానికి సవరించిన ప్రణాళిక ,ఎన్ఎఫ్‌సీఎల్, టీవీ9 జంక్షన్లలో ఫ్లైఓవర్, అండర్‌పాస్ పనులకు ఆమోదం, సైబరాబాద్, మల్కాజ్ గిరి కార్పొరేషన్ల కు తలా రూ.500 కోట్లు బడ్జెట్ కేటాయింపు, జీహెచ్‌ఎంసీ, మల్కాజ్ గిరి సైబరాబాద్ కార్పొరేషన్ల ఆదాయాలు-ఖర్చులు తాత్కాలికంగా జీహెచ్‌ఎంసీ జనరల్ ఫండ్ ద్వారా నిర్వహణ తోపాటు మొత్తం 30అంశాలకు కమిటీ ఆమోదం తెలిపింది. ఈసమావేశంలో జీహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్, అదనపు కమిషనర్‌లు సత్యనారాయణ, జోనల్ కమిషనర్‌లు కమిషనర్ లుప్రియాంక అల, మందా మకరందు, జి ముకుంద రెడ్డి, కేఏ మంగతాయారు, ఎస్ శ్రీనివాసరెడ్డి, చంద్రకళ, విజిలెన్స్ ఏఎస్పీ నరసింహ రెడ్డి,చీఫ్ ఇంజనీర్ రత్నాకర్, జ్యోతిర్మయి, సిసిపి కే. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సార్.. మాకు ఇళ్లు ఇవ్వరా?

-ఇందిరమ్మఇండ్లు, డబుల్‌బెడ్‌రూం కోసం పేదల ఆరాటం
-నిత్యం ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధుల చుట్టూ చక్కర్లు
-ప్రజావాణిలోనూ ప్రతివారం వందల్లో దరఖాస్తులు

ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ జితేందర్‌రెడ్డి, డిఆర్‌వో వెంకటాచారి తదితరులు

హైదరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త:

గ్రేటర్ హైదరాబాద్‌లో డబుల్ బెడ్రూం ఇండ్ల కోసం పేదలు కొండంత ఆశతో ఎదురు చూస్తున్నారు. ఇందుకోసం ప్రజాప్రతినిధులు, అధికారుల చుట్టూ కాళ్లరి గేలా తిరుగుతున్నారు. ప్రజాప్రతినిధులకు వారికి ఏం చెప్పాలో తెలియక తలలు పట్టుకుంటున్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఇందిరమ్మ ఇళ్లు కావాలని కొందరు, డబుల్‌బెడ్‌రూం కేటాయించాలని మరికొందరు ఇలా కలెక్టరేట్‌కు క్యూ కట్టారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో హౌసింగ్ శాఖకు సంబంధించిన 252వస్తే ..ఇందిరమ్మ ఇళ్లకొరకు 247 దరఖాస్తులు వచ్చాయి. వీటిని అదనపు కలెక్టర్ జింతేందర్‌రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి ఈవెంకటాచారి స్వీకరించారు. కాగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో గ్రేటర్ హైదరాబాద్లో అర్హులైన పేదలకు లక్ష డబుల్ బె డ్రూం ఇండ్లు నిర్మించి ఇస్తామని ప్రకటించిన వి షయం తెలిసిందే. ఇందులో భాగంగా జీహెచ్‌ఎంసీ పరిధిలోని పలు లొకేషన్లలో ఇండ్ల నిర్మాణం మొదలు పెట్టింది. కొన్ని చోట్ల నిర్మా ణం పూర్తి చేసుకోగా పేదలకు పంపిణీ చేశారు. ఇంకా చాలా చోట్ల నిర్మాణం పూర్తి కాగా పంపిణీ చేయకుండా నిలిపివేశారు మరికొన్ని చోట్ల నిర్మాణ దశలో ఉన్నాయి. ఈ ఇండ్లలో తమకు అవకాశం దక్కుతుందో? లేదో అని పేదలు ఆశగా ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో కొద్దిరోజులుగా కలెక్టరేట్ చుట్టూ పేదలు సొంతింటి కోసం దరఖాస్తులు పట్టుకుని కాళ్లరిగేలా తిరుగుతున్నారు.

ఎలాగైనా ఇప్పించండి...

ఒవైపు ప్రజావాణిలో దరఖాస్తులు సమర్పిస్తూనే మరోవైపు ఎమ్మెల్యేలు,ఎంపి, మంత్రి ఇలా ప్రజాప్రతినిధుల ఇండ్ల చుట్టూ తిరుగుతున్నారు. దీంతో గ్రేటర్ ఎమ్మెల్యేలు తమ కార్యాలయంలో ఉన్నా, బస్తీలకు వెళ్లినా వీటి గురించే ప్రజలు అడుగుతుండడంతో వారికి నచ్చచెప్పలేక తలలు పట్టుకుంటున్నారు. కొంత మంది తమకు ఉన్న పలుకుబడిని ఉపయోగించి ఇతర ప్రజాప్రతినిధులతో సిఫారసు లెటర్లు తీసుకొస్తున్నారు. పక్క నియోజకవర్గం ఎమ్మెల్యే తమకు బాగా తెలుసని కొంతమంది, బంధువు అని మరికొంత మంది ఇండ్ల కోసం తంటాలు పడుతున్నారు. దీంతో గత్యంతరం లేని పరిస్థితిలో ఎమ్మెల్యేలు డబుల్ బెడ్రూం ఇండ్ల కోసం వచ్చేవారి అనుమానాలను నివృత్తి చేస్తూ త్వరలో అందుతాయని నచ్చజెప్పి పంపిస్తున్నారు. అలాగే మూసీ సుందరీకరణలో భాగంగా రివర్ బెడ్‌లో నివాసముంటూ ఇండ్లు కోల్పోతున్న వారికి ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామని ప్రకటించింది. ఇప్పటికే కొంతమంది ఆయా ప్రాంతాల్లోని డబుల్ బెడ్‌రూం ఇండ్లలోకి వచ్చి చేరారు. దీంతో ఇప్పటికే కట్టిన ఇండ్ల పంపిణీ పూర్తయితే మళ్లీ కొత్త గా కట్టేది ఎప్పుడు ? తమకు వచ్చేది ఎప్పుడనే అనుమానాల మధ్య పేదలు దరఖాస్తులు పట్టుకు ని కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.

బలవంతంగా రంగులు పూస్తే ఊరుకునేది లేదు

-వేడుకల్లో డిజెలకు ఎలాంటి అనుమతి లేదు
-రోడ్లపై న్యూసెన్స్ చేస్తే వాహనాలను సీజ్ చేస్తాం
-ఆకతాయిల ఆటకట్టించేందుకు మఫ్టీలో షీటీమ్స్
-నగర పోలీస్ కమిషనర్ విసి సజ్జనార్

హైదరాబాద్, మార్చి 2 ప్రభాతవార్త

నగరంలో హోలీ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్ సూచించారు. ఇతరులకు ఇబ్బంది కలిగించేలా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. బంజారాహిల్స్‌లోని టీజీఐసీసీసీ నుంచి సోమవారం ఆయన పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. పండుగ పూట ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా విజిబుల్ పోలీసింగ్‌కు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. బ్లూ కోట్స్, పెట్రోలింగ్ సిబ్బంది నిరంతరం గస్తీ కాయాలన్నారు. ఇష్టం లేని వారిపై బలవంతంగా రంగులు పూస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. బహిరంగ ప్రదేశాల్లో, పాదచారులు, వాహనాలపై రంగులు చల్లొద్దని, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించే ఆకతాయిల ఆటకట్టించేందుకు నగర వ్యాప్తంగా మఫ్టీలో షీ టీమ్స్ నిఘా ఉంటుందన్నారు. ప్రజలు రసాయన రంగులకు బదులు సహజసిద్ధమైనవి వాడాలన్నారు. వేడుకల్లో డీజేలకు ఎలాంటి అనుమతి లేదని చెప్పారు. రోడ్లపై యువకులు గుంపులుగా తిరుగుతూ న్యూసెన్స్ చేస్తే వాహనాలను సీజ్ చేస్తామనన్నారు. ప్రస్తుతం రంజాన్ మాసం నేపథ్యంలో ముస్లింల ప్రార్థనలకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూడాలన్నారు. పీస్ కమిటీల సమన్వయంతో పోలీసులు పనిచేయాలని చెప్పారు. సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు.

మద్యం దుకాణాలపై ఆంక్షలు: సీపీ

హోలీ సందర్భంగా హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో మంగళవారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మద్యం దుకాణాలు, కల్లు కాంపౌండ్లు, బార్ అండ్ రెస్టారెంట్లపై ఆంక్షలు విధించినట్లు తెలిపారు. హోలీ పండుగ సందర్భంగా నిబంధనలు ఉల్లంఘిస్తే సిటీ పోలీస్ యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చెస్తామని స్పష్టం చేశారు. నగరంలో ఎక్కడైనా శాంతిభద్రతల సమస్య తలెత్తితే వెంటనే డయల్ 100కు సమాచారం ఇవ్వాలని సూచించారు. పోలీసులకు సహకరించి పండుగను సంతోషంగా జరుపుకోవాలని నగర ప్రజలను కోరారు. ఈ సమావేశంలో అదనపు సీపీ తఫ్సీర్ ఇక్బాల్,జాయింట్ సీపీలు శ్వేత,ఎస్ఎం విజయ్ కుమార్,డీసీపీలు ఖారే కిరణ్ ప్రభాకర్,రూపేశ్,వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షా కేంద్రంలో కలెక్టర్ హరిచందన ఆకస్మిక తనిఖీ

-పరీక్షా నిర్వహణ తీరు.. సదుపాయాల పరిశీలన

ఎగ్జామ్ సెంటర్‌లో పరిశీలిస్తున్న కలెక్టర్ హరిచందన దాసరి

హైదరాబాద్, మార్చి 2,ప్రభాతవార్త:

ఇంటర్మీడియట్ పరీక్షల నేపథ్యంలో జిల్లాలో ఏర్పాటు చేసిన అన్ని పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించడం జరిగిందని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు. సోమవారం ఇంటర్ మొదటి సంవత్సర పరీక్ష నిర్వహణ సందర్భంగా మౌలానా ఆజాద్ మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి విద్యార్థులు పరీక్ష రాస్తున్న నిర్వహణ తీరును పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకై 217 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసే విధంగా కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించడం జరిగిందని తెలిపారు. పరీక్షలు ముగిసే వరకు కూడా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఇంటర్మీడియట్ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా ఇంటర్మీడియట్ అధికారి జిల్లాలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలకు 96077మందికి గాను 91029 మంది హాజరయ్యారని, అలాగే 5048 మంది గైరాజరయ్యారని కలెక్టర్‌కు వివరించారు. పరీక్షా కేంద్రం తనిఖీ లో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ 520 మందికి గాను 486 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని అలాగే 34 మంది గైరాజరైనట్లు, ఓకేషనల్ క్యాంప్ నిర్వహణ గురించి కూడా వివరించారు. కేంద్రంలో త్రాగునీరు, మెడికల్ సదుపాయం, పరీక్ష కేంద్రాల పరిశుభ్రత తదితర అంశాలపై కలెక్టర్‌కు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ఒడ్డెన్న,కళాశాల ప్రిన్సిపాల్ అరుంధతి, సీసీఓ శివరామకృష్ణ,కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

పటాన్‌చెరు సర్కిల్‌లో సిఎంసి కమిషనర్ సృజన ఆకస్మిక తనిఖీ

పారిశుధ్య లోపాలపై అసంతృప్తి..జరిమానా విధించాలని ఆదేశం

తనిఖీ సందర్భంగా అధికారులతో మాట్లాడుతున్న సిఎంసి కమిషనర్ జి.సృజన తదితరులు

హైదరాబాద్, మార్చి 2,ప్రభాతవార్త:

పటాన్‌చెరు సర్కిల్-46, ఎస్ఎల్‌పీ జోన్, సిఎంసి పరిధిలోని పలు ప్రాంతాల్లో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జి. సృజన సోమవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈసందర్భంగా పటాన్‌చెరు డంపింగ్ యార్డ్‌ను సందర్శించి పరిస్థితులను సమీక్షించారు. డంపింగ్ యార్డ్‌లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులు, వ్యర్థాల నిర్వహణ విధానం, ఆర్‌బి రహదారుల నిర్వహణ స్థితిని కమిషనర్ సమీక్షించారు.అలాగే ఐఏఎల్‌పీ ప్రాంతాన్ని పరిశీలించి పారిశుద్ధ్య లోపాలపై అసంతృప్తి వ్యక్తం చేసి జరిమానా విధించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. డంపింగ్ యార్డ్ నిర్వహణ మార్గదర్శకాలకు అనుగుణంగా ఉండేలా, వ్యర్థాల శాస్త్రీయ ప్రాసెసింగ్ చేపట్టేలా మెరుగుపరిచేలా తగిన చర్య లు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈతనిఖీలో డీఈఈ, ఏఈఈ, గ్రూప్ ట్రైనీ అధికారి,పారిశుద్ధ్య సిబ్బంది,రామ్‌కీ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

హోటళ్లలో డిప్యూటీ కమిషనర్ తనిఖీలు

-నిర్వాహకులు శుభ్రత పాటించకుంటే చర్యలు

అత్తాపూర్ మార్చి 2, ప్రభాతవార్త :

హోటళ్ల నిర్వాహకులు ప్రతి ఒక్కరూ ఆహార నాణ్యత ప్రమాణాలు పాటించాలని లేకుంటే కఠిన చర్యలు ఉంటాయని అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య హెచ్చరించారు.సోమవారం అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని హైదర్‌గూడ గోల్డెన్ ప్యాలెస్ హోటల్‌లో ఫుడ్‌సేఫ్టి ఆఫీసర్ సౌమ్యరెడ్డితో కలిసి డిసి సమ్మయ్య తనిఖీలు చేపట్టారు.ఈ మేరకు హోటల్‌లో పలు నమూనాలను తీసుకొని ల్యాబ్‌కు పంపించారు.అనంతరం వారు మాట్లాడుతూ...హోటళ్ల నిర్వహకులు పరిశుభ్రత పాటించాలని కస్టమర్ల నాణ్య మైన ఆహారాన్ని అందించాలని సూచించారు.పరిశుభ్రత పాటించకుండా నిర్వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రతిఒక్కరూ ఆహార భద్రత ప్రమాణాలు పాటించాలన్నారు.

బేగంబజార్‌లో హోలీ సంబరాలు

బేగంబజార్,మార్చి 2ప్రభాతవార్త:

బేగంబజార్‌లో హోళి పండుగ సంబరాల్లో ఉత్తర భారతీయులుఅత్యంత వైభవంగా ఒకరిపై ఒకరు రంగుల్లు చల్లుకున్నారు. బేగంబజార్ హోళి ఉత్సవ సమితి,అధ్యక్షులు అవినాస్ దేవుడా, మనిష్‌బాటి,గోవింద్, విజయ్‌కుమార్,భజరంగ్ రాజ్ పన్వార్,రాజేష్ సోలంకిల ఆధ్వర్యంలో 30వ హోళి వేడుకలో మార్వాడిలు,ఉత్తర భారతీయులు, గుజరాతీలు,వ్యాపారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్ని హోళి ఉత్సవాలను ఆనందంగా జరుపుకున్నారు.కోల్సావాడి మాలి సమాజ్ భవనం నుంచి ప్రారంభమైన హోళీ ర్యాలీ బేగంబజార్‌మార్కెట్ పూర్తిగా తిరిగారు.ఈ సంబురాల్లో పుక్‌రాజ్ కచ్చవా,రాజేష్‌సోలంకి, బిజెపి గోల్కొండజిల్లా అధ్యక్షులు టి.ఉమామహేంద్ర, మాజీ కార్పొరేటర్ లాల్‌సింగ్,బంకట్‌బాటి తదితరలు పాల్గొన్నారు.ముందు జాగ్రత్త చర్యగా అఫ్జల్‌గంజ్,గోషామహల్ ఇన్‌స్పెక్టర్లు మోహన్‌రావు,బి.శ్రావణ్‌కుమార్‌ల పర్యవేక్షణలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

సాంప్రదాయబద్ధంగా కామదహనం

- నేడు రంగుల కేళీ...హోలీ

చాంద్రాయణగుట్ట దేవి దేవాలయం వద్ద కామదహనం వేస్తున్న నిర్వాహకులు

చాంద్రాయణగుట్ట, మార్చి 2, ప్రభాతవార్త : పాతబస్తీ వ్యాప్తంగా సోమవారం రాత్రి కామదహన కార్యక్రమాన్ని సాంప్రదాయబద్ధంగా, భక్తి ప్రపత్తులతో జరుపుకున్నారు. హోలీ పండుగకు ముందు రోజు పాల్గుణ మాసం పౌర్ణమిని కాముని పున్నమిగి పిలుచుకుంటారు. ఆలయాలు, బస్తీ కూడళ్లు, ప్రధాన చౌరస్తాలతో కర్రలు, పిడికలు, పాత ఫర్నీచర్ తదితర సామాగ్రిని పోగేసి అందులో ఏర్పాటు చేసి కాముని బొమ్మను పసుపు, కుంకుమ, పూలు పండ్లుతో పూజించి కొబ్బరి కాయలు సమర్పించి, హారతి ఇచ్చి నైవేద్యాలను సమర్పించారు. యువకులు కేరింతలు కొడుతూ నృత్యాలు చేయగా మహిళల పూజల మధ్య కామదహనం చేశారు. పాతనగరంలోని చాంద్రాయణగుట్ట, ఛత్రినాక, ఉప్పుగూడ, అరుంధతికాలనీ, రక్షాపురం, లలితాబాగ్, గౌలిపురా, సుల్తాన్‌షాహి, హరిబౌలి, శాలిబండ, లాల్‌దర్వాజా, అలియబాద్, శంషీర్‌గంజ్ తదితర ప్రాంతాలలో కామదహనాలు జోరుగా సాగాయి. ఒకవైపు చంద్రగ్రహణం కారణంగా కామదహనం సోమవారం, హోలీ పండుగను గురువారం (4వ తేదీ) జరుపుకోవాలని కొందరు పండితుల మాటలు సామాజిక మాధ్యమాలలో వైరల్ అవుతుండగా పంచాంగాలు, కొన్ని క్యాలెండర్లు, ప్రభుత్వ క్యాలెండర్ల ప్రకారం కామదహనం సోమవారం రాత్రి, హోలీ పండుగ బుధవారంగా పేర్కొన్నాయి. అదేప్రకారం ఈనెల 3వ తేదీన హోలీ పండుగ సెలవును ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలో ప్రకటించాయి. ఈ నేపథ్యంలో పండుగపై ప్రజల్లో డైలమా ఏర్పడింది.

మల్కాజిగిరి నగరపాలక సంస్థలో ప్రజావాణి

ఎంఎంసిలో ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న కమిషనర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, చిత్రంలో అదనపు కమిషనర్ సి.ఎన్.రఘుప్రసాద్ తదితరులు

హైదరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త

మల్కాజిగిరి నగరపాలక సంస్థ (ఎంఎంసి) ప్రధాన కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం జరిగింది. ఈ ప్రజావాణి కార్యక్రమంలో కమిషనర్‌తో పాటు అన్ని విభాగాల విభాగాధిపతులు, జోనల్, సర్కిల్ కార్యాలయాలలో సంబంధిత జడ్సిలు, డిసిలు పాల్గొన్నారు. సోమవారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు జరిగిన ఈ కార్యక్రమంలో కమిషనర్ టి. వినయ్ కృష్ణారెడ్డి అన్ని విభాగాల విభాగాధిపతులతో కలిసి పాల్గొని ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా పౌర సమస్యలను సత్వరంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రధాన కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో 33 ఫిర్యాదులు అందాయి. వాటిలో ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించినవి 11, టౌన్‌ప్లానింగ్ విభాగానికి 15, రెవెన్యూ సంబంధించినవారి మూడుతో పాటు ఫైనాన్స్, పారిశుధ్యం, అర్బన్ బయోడైవర్సిటీ, విజిలెన్స్ సంబంధించిన ఫిర్యాదులు నమోదయ్యాయి.

కుటుంబం ఆత్మహత్యకు కారకులైన వడ్డీ వ్యాపారుల అరెస్టు

-వివరాలు వెల్లడించిన డిసిపి రక్షిత మూర్తి

నిందితుల వివరాలు వెల్లడిస్తున్న డిసిపి రక్షిత మూర్తి, చిత్రంలో అదనపు డిసిపి నర్సయ్య, ఏసిపి జగన్, సిబలు కిరణ్‌కుమార్,మొహమ్మద్ హఫీజుద్దీన్

హైదరాబాద్,మార్చి 2, ప్రభాతవార్త

హ్యాండ్‌లోన్ వేధింపుల కారణంగానే అంబర్‌పేట లో రామ్‌రాజ్ కుటుంబం ఆత్మహత్య కేసును పోలీసులు ఛేదించారు. అంబర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ముగ్గురి సామూహిక ఆత్మహత్య కేసులో, అప్పుల వసూలు కోసం వేధింపులకు పాల్పడి మరణానికి కారణమైన నలుగురు అక్రమ వడ్డీ వ్యాపారులను పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. కేసు వివరాలు సికింద్రాబాద్ డిసిపి రక్షితా కృష్ణమూర్తి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. గత ఫిబ్రవరి 24 మధ్యాహ్నం 12 గంటలకు బాధితురాలు కర్ణేకర్ అమూల్య ఫిర్యాదు మేరకు ఈ కేసు వెలుగులోకి వచ్చింది. బాపునగర్ లోని తమ నివాసంలో తండ్రి కర్ణేకర్ రాంరాజ్ (54), తల్లి శ్రీమతి మాధవి, తమ్ముడు కర్ణేకర్ శశాంక్ రాజ్ విగతజీవులుగా పడి ఉన్నారని ఆమె ఫిర్యాదు చేశారు. తండ్రి, తమ్ముడు వేర్వేరు గదుల్లో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఉండగా, తల్లి మంచంపై మృతి చెంది ఉంది. తొలుత ఈ కేసును క్రైమ్ నం109/2026, సెక్షన్ 194 బిఎన్ఎస్ఎస్ కింద నమోదు చేయగా, ఘటనా స్థలంలో లభించిన ఆత్మహత్య లేఖల ఆధారంగా వడ్డీ వ్యాపారుల వేధింపులే మరణానికి కారణమని తేలింది.

ఆత్మహత్యకు ప్రేరేపించిన కారణాలు...

మృతులు మల్లాపూర్,చక్రిపురంలో "కింగ్స్ బిర్యానీ" హోటళ్లను నడపడానికి సుమారు రూ. 57 లక్షల అప్పు తీసుకున్నారు. నిందితులు దానికి అక్రమంగా అధిక వడ్డీ వసూలు చేస్తూ కిందివిధంగా వేధింపులకు పాల్పడ్డారు అపరిమితమైన మరియు చట్టవిరుద్ధమైన వడ్డీని డిమాండ్ చేయడం,బలవంతంగా ఖాళీ చెక్కులు, ప్రామిసరీ నోట్లు, ఎంవోయూలు మరియు అసలు భూమి పత్రాలను స్వాధీనం చేసుకొన్నారు. ఫోన్ ద్వారా నిరంతరం అవమానిస్తూ, బెదిరింపులకు దిగారు. ఇంటికి వచ్చి బహిరంగంగా పరువు తీస్తామని భయపెట్టారు.ఆత్మహత్యకు ముందు రోజు రాత్రి కూడా నిందితులు ఫోన్ చేసి తీవ్రంగా హెచ్చరించినట్లు కాల్ డేటా రికార్డుల (సిడిఆర్) ద్వారా నిర్ధారణ అయ్యింది. దీనితో ఈ కేసును సెక్షన్ 108 బిఎన్ఎస్(ఆత్మహత్యకు ప్రేరేపించడం) కింద మార్చారు.

నిందితుల వివరాలు...

నిందితుల వివరాలు ఇలా ఉన్నాయి.. ఏ 1గా మొహమ్మద్ వసీ ఉజ్ జమాన్ అలియాస్ ఇర్ఫాన్ (57)మౌలాలీకి చెందిన రియల్ ఎస్టేట్, స్క్రాప్ వ్యాపారి.ఎ2: పి.రాజశేఖరరెడ్డి (55) మౌలాలీకి చెందిన ఇతను భవన నిర్మాణ రంగంతో పనిచేస్తున్నాడు.ఏ3 మొహమ్మద్ నవాజ్ (50) ఓల్డ్ సఫిల్‌గూడకు చెందిన వ్యాపారి, ఏ4 సయ్యద్ మజీద్ హైదర్ (53)మౌలాలీకి చెందిన ఎలక్ట్రిషియన్. ఈ నలుగురు నిందితుల నుండి మృతులు సంతకం చేసిన 12 ఖాళీ చెక్కులు,6 ఖాళీ ప్రామిసరీ నోట్లు,లోన్ అగ్రిమెంట్లు,యాదాద్రి భువనగిరి జిల్లా, గాంధీమల్ గ్రామంలోని 3 ఎకరాల వ్యవసాయ భూమి అసలు పత్రాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.నిరంతర వేధింపులు మరియు మానసిక క్షోభకు గురిచేసి కుటుంబం ఆత్మహత్య చేసుకునేలా ప్రేరేపించినందుకు గాను నిందితులను న్యాయస్థానం ముందు హాజరుపరిచి, జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు. ఈ సమావేశంలో అదనపు డిసిపి జె. నరసయ్య,ఏసీపిజి. జగన్,ఇన్ స్పెక్టర్ టి.కిరణ్ కుమార్, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ మొహమ్మద్ హఫీజుద్దీన్ పాల్గొన్నారు.

మార్కెట్ అభివృద్ధికి తోడ్పాటు : ఎమ్మెల్యే శ్రీగణేష్

సమీక్షలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీగణేష్

కంటోన్మెంట్, మార్చి 2 ప్రభాతవార్త: కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ సోమవారం బోయిన్ పల్లి మార్కెట్ కమిటీ పాలకవర్గం, అధికారులతో సమీక్ష నిర్వహించారు. బోయిన్ పల్లి మార్కెట్ అభివృద్ధి, మార్కెట్‌కు వచ్చే రైతులకు, హమాలీలకు సౌకర్యాలు, మార్కెట్‌కు ఆదాయ వనరులను పెంచడం, మార్కెట్‌లో పరిశుభ్రత, మార్కెట్‌లో చేపట్టవలసిన మౌళిక వసతులపై మార్కెట్ కమిటీ కార్యాలయంలో పాలకవర్గం, అధికారులతో ఎమ్మెల్యే చర్చించారు. ఈ సమీక్షలో అధికారులు, పాలకవర్గం పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు. ముఖ్యంగా వే బ్రిడ్జి నిర్మాణం, అసంపూర్తిగా ఉన్న షాపుల నిర్మాణం, టాయిలెట్లు, తాగునీరు ఏర్పాటు చేయించాలని ఎమ్మెల్యేను కోరారు. అధికారులకు తగిన సూచనలు చేసి, ప్రభుత్వం నుంచి ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా అందిస్తానని ఎమ్మెల్యే చెప్పారు. బోయిన్ పల్లి మార్కెట్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దడంతో పాటు మార్కెట్ కు ఆదాయం కూడా పెరగడానికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సమీక్షలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాగిరి ఆనంద్ బాబు, సెక్రటరీ వెంకటేష్, డైరెక్టర్లు శరత్, ప్రభాకర్, సంతోష్, అస్లాం, రామ్, జూలియస్ పాల్గొన్నారు.

ఎంఎంసి కమిషనర్‌ను కలిసిన గ్రూప్-1 అధికారులు

ఎంఎంసి కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డిని కలిసిన శిక్షణలో ఉన్న గ్రూప్-1 అధికారులు, చిత్రంలో అదనపు కమిషనర్ రఘుప్రసాద్ తదితరులు

హైదరాబాద్, మార్చి 2 ,ప్రభాతవార్త మల్కాజిగిరి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం కమిషనర్ టి.వినయ్ కృష్ణారెడ్డిని శిక్షణలో ఉన్న గ్రూప్-1 అధికారులు కలిశారు. మున్సిపాలిటీలలో క్షేత్ర స్థాయి అవగాహన కోసం రెండు రోజుల శిక్షణలో భాగంగా అదనపు కమిషనర్ (పారిశుధ్యం) సి.యన్.రఘుప్రసాద్ ఆధ్వర్యంలో 12 మంది శిక్షణలో ఉన్న గ్రూప్ 1 అధికారులను జోన్‌కి నలుగురు చొప్పున మల్కాజిగిరి నగరపాలక సంస్థలోని మూడు జోన్లలోని అన్ని సర్కిళ్ల పర్యటించాలని తెలిపారు. వారు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న పలు అంశాలను నిశితంగా పరిశీలించాలని కమిషనర్ ఆదేశించారు.పారిశుధ్య కార్మికుల హాజరు, ఇంటింటి నుండి చెత్త సేకరణ, ఫీజు, స్వచ్ఛ ఆటో టిప్పర్ పనితీరు, దోమల నివారణ కార్యకలాపాలు, యాంటీ లార్వా ఆపరేషన్, ఫాగింగ్ ఆపరేషన్, ఫుడ్ సేఫ్టీ పర్యవేక్షణ, వెటర్నరీ కార్యకలాపాలు ,పార్కులు మరియు ఆట స్థలాలు,చెత్త వేరు చేసే పద్ధతులు,భవన నిర్మాణ వ్యర్థాల నిర్వహణ,పౌర పిర్యాదుల పరిష్కార వ్యవస్థ,రెవెన్యూ కలెక్షన్ తదితర అంశాలను పరిశీలించాలని కమిషనర్ శిక్షణలో ఉన్న గ్రూప్ వన్ అధికారులను ఆదేశించారు.

6న మహిళల సాధికారతపై "ఎంపవర్ 2026 "



పోస్టర్ ఆవిష్కరిస్తున్న సామిని సుంకర, ఫణిశ్రీ, పద్మ తదితరులు

హైదరాబాద్, మార్చి 2,ప్రభాతవార్త: మహిళా వ్యాపారవేత్తలు వ్యాపారంలో అభివృద్ధికి అవసరమయ్యే స్కీంలు, వారి ఆరోగ్యం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎంపవర్ 2026 సీజన్ 1" కార్యక్రమాన్ని ఈ నెల 6న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకు హైదరాబాద్లోని నోవాటెల్ హెచ్ఐసిసిలో నిర్వహించనున్నట్టు వుయ్ ఎయిమ్ సంస్థ ఫౌండర్ డా.సామిని సుంకర, కోఫౌండర్ ఫణిశ్రీ తెలిపారు. ఈ మేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి సీతక్క హాజరై కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. ఆసక్తి ఉన్న మహిళలు కార్యక్రమంలో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. మహిళా ఐపిఎస్, ఐఎఎస్, వ్యాపార తదితర రంగాల నిపుణులు హాజరై, తమ సూచనలు, సలహాలిస్తారని తెలిపారు. మహిళలు తమ వ్యాపారాలను వేగవంతం చేయడమే తమ లక్ష్యమని వారు పేర్కొన్నారు. ఈసమావేశంలో సంస్థ ప్రతినిధులు పద్మ , మారవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాలకు అతీతంగా బస్తీ అభివృద్ధి చేసుకోవాలి



చింతల రామచంద్రారెడ్డితో పల్లపు విష్ణు.

జూబ్లీహిల్స్, మార్చి 2, ప్రభాతవార్తః బస్తీలను రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేసుకోవాలని ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి కోరారు. ఫిల్మ్‌నగర్ బండారు బాల్‌రెడ్డినగర్ బస్తీ ఎన్నికల్లో నూతన బస్తీ అధ్యక్షుడిగా పల్లపు విష్ణు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన చింతల రామచంద్రారెడ్డిని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ బస్తీ అభివృద్ధి కోసం కృషి చేయాలని, తనవంతు సహకారాన్ని అందిస్తానని అన్నారు. కార్యక్రమంలో హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి గడ్డం వెంకటస్వామి, జూబ్లీహిల్స్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు ముద్దంగుల శ్రీనివాస్, సెంట్రల్ జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షుడు గండె అరుణ్‌కుమార్, ఖైరతాబాద్ అసెంబ్లీ బీజేవైఎం అసెంబ్లీ కో కన్వీనర్ దండుగుల శేఖర్, బీజేపీ నేతలు బోయ రామాంజనేయులు, బస్తీ నేతలు ఓర్సు రమేషన, పల్లపు అర్జున్, నరేష్, రోబో శ్రీను, అనీల్ తదితరులు పాల్గొన్నారు.



హిమాయత్‌నగర్ బాగేఖానాలో సిసిటివి సెక్యూరిటీ కెమెరాలను ప్రారంభిస్తున్న బిజెపి చింతల రామచంద్రారెడ్డి , అభిషేక్ యాదవ్, తదితరులు

రూ.16 లక్షల విద్యార్థులకు ఫీజులు, స్కాలర్‌షిప్ వెంటనే చెల్లించాలి : ఆర్.కృష్ణయ్య

-6న రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థుల ప్రదర్శన

సైఫాబాద్, మార్చి 2 ప్రభాతవార్త: రాష్ట్రంలోని 16 లక్షల మంది బిసి,ఎస్సీ,ఎస్టీ విద్యార్థుల ఫీజులు, స్కాలర్‌షిప్‌ల బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 6వ తేదీన విద్యార్థులు తరగతులు బహిష్కరించి, జిల్లా కలెక్టర్, ఆర్డీవో, ఎంఆర్ఓ, కార్యాలయాల ఎదుట ప్రదర్శనలు కొనసాగించాలని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో 18 బిసి సంఘాల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశానికి బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పగిళ్ళ సతీష్ అధ్యక్షత వహించారు. ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ అన్ని రకాల కాంట్రాక్టర్లకు ప్రభుత్వం వేలకోట్ల కొద్ది బిల్లులు చెల్లిస్తున్నదని, పేద విద్యార్థులు చదువుకునేందుకు మాత్రం నిధులు విడుదల చేయకుండా అన్యాయం చేస్తున్నదని ఆరోపించారు. అర్థశతాబ్ధం చరిత్రలో ఏ ప్రభుత్వం కూడా స్కాలర్‌షిప్‌లు చెల్లించకుండా ఇంత దారుణంగా వ్యవహరించలేదని, ఇది ప్రభుత్వం ఫెయిల్ కింద భావిస్తున్నామని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 28 నెలల కావస్తున్నదని, లక్షల కోట్లు అప్పులు తీసుకుందని, మంత్రులు, ఎమ్మెల్యేలు వేల కోట్ల రూపాయలు సంపాదించుకుంటున్నారని, పొరపాటున ప్రభుత్వం పోతే అప్పులు ఎవరూ తీర్చాలని ? ఆర్.కృష్ణయ్య ప్రశ్నించారు. విద్యార్థులకు సంబంధించిన పథకాలను ప్రభుత్వం ఎత్తివేసే కుట్ర చేస్తున్నదని ధ్వజమెత్తారు. ఇప్పటికైన ప్రభుత్వం ఫీజుల, స్కాలర్‌షిప్‌లు బకాయిలను చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు నీల వెంకటేష్, బిసి నాయకులు సి.రాజేందర్‌ముదిరాజ్, జి.అనంతయ్య, మోదీ రాందేవ్, నిఖిల్ పటేల్, అంజీగౌడ్, రాజేష యాదవ్, కిషోర్‌యాదవ్, పి.వినయ్‌కుమార్, మేకల శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

18 బిసి సంఘాల సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య , చిత్రంలో నీల వెంకటేష్, పగిళ్ల సతీష్, అనంతయ్య, రాజేందర్ తదితరులు

భక్తిరంజితంగా డాక్టర్ ఏ.ఎస్. మాధురి కచేరీ

చిక్కడపల్లి మార్చి 2 (ప్రభాతవార్త) : వీణా విద్వాన్, సుప్రసిద్ధ వీణా విద్వాంసురాలు, వండర్ బుక్ అఫ్ వరల్డ్ రికార్డు గ్రహీత డాక్టర్ ఏ.ఎస్.మాధురి సోమవారం నిర్వహించిన భక్తి సంగీత కార్యక్రమం అందరిని ఆధ్యాత్మికసాగరంలో తేలియాడించింది. చిక్కడపల్లి లో నిర్వహించిన భక్త రామదాసు జయంతి ఉత్సవాల సందర్భంగా వీణా విద్వాసురాలు ప్రముఖ గాయని డాక్టర్ మాధురి తన గానంతో అందరి నుండి ప్రశంసలు అందుకున్నారు. వీణా విద్వాంసురాలిగా సుపరిచితులైన మాధురి , ఈ కార్యక్రమంలో తన అద్భుతమైన గాత్రంతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. ఆమె గాత్రం చాలా స్పష్టంగా, శ్రావ్యంగా సాగింది.రామదాసు కీర్తనల ఎంపిక: భక్త రామదాసు రచించిన ప్రసిద్ధ కీర్తనలను ఆమె ఆలపించారు. భక్తి రసం ఉట్టిపడేలా సాగిన ఈ గానం రామ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.వీణపై ఆమెకున్న పట్టు గాత్రంలోనూ ప్రతిబింబించింది. సంగతులు, గమకాలు ఎంతో లయబద్ధంగా, శాస్త్రీయ పద్ధతిలో సాగాయి. రామదాసు కీర్తనలలోని ఆర్తిని, భక్తిని తన గాత్రం ద్వారా ప్రతిబింబిస్తూ శ్రోతలను భక్తి భావంలో ముంచెత్తారు. ఒక వైపు వీణపై ప్రపంచ రికార్డులు సృష్టించిన ఆమె, మరో వైపు గాత్రంలోనూ ఇంతటి ప్రతిభ కనబరచడం పట్ల సంగీత అభిమానులు , ప్రముఖులు ఆమెను అభినందించారు. డాక్టర్ ఏ.ఎస్. మాధురి కేవలం వాయిద్యానికే పరిమితం కాకుండా, గాత్రంలోనూ తనదైన ముద్ర వేయడం విశేషం.

గాత్ర కచేరి నిర్వహిస్తున్న డాక్టర్ ఏ.ఎస్.మాధురి

ప్రజా అవసరాలను తీర్చేందుకు పాదయాత్రలు : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

యూసుఫ్‌గూడ, మార్చి 2, ప్రభాతవార్త : ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎప్పటికప్పుడు పాదయాత్రలు చేసి సమస్యలు గుర్తించి పరిష్కారానికి తగిన విధంగా కృషి చేయటం జరుగుతుందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. సోమవారం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని సబ్దార్‌నగర్, రాజీవ్‌గాంధీనగర్, శివాజీనగర్, రామారావునగర్‌తో పాటు మోతీనగర్ ప్రాంతంలోని కబీర్‌నగర్, అవంతినగర్‌లో పలు సమస్యలను పరిశీలించారు. సబ్దార్‌నగర్‌లో కల్వర్టు నిర్మాణం అదేవిధంగా రాజీవ్‌గాంధీనగర్‌లో బి.బ్లాక్ నుంచి ఏ బ్లాక్ వరకు రోడ్డును ఏర్పాటు చేయాలని కోరారు. సర్వే నంబర్ 18 నుంచి క్యాబా మజీద్ వరకు స్ట్రామ్ వాటర్ డ్రైన్ పనులు పరిశీలించారు. అదే విధంగా శివాజీనగర్‌లో ఇప్పటి వరకు కమ్యూనిటీ హాల్ లేకపోవడంతో నూతనంగా నిర్మించాలని కోరడంతో స్థలాన్ని పరిశీలించారు. రామారావునగర్‌లో నాలా పనులు దాదాపు పూర్తి కావస్తున్నప్పటికీ వంద మీటర్ల వరకు పెండింగ్‌లో ఉండటంతో ఇంజనీరింగ్ సెక్షన్ ఈఈని తగిన విధంగా ఎస్టీమేట్ వేసి పనులు త్వరగా పూర్తయ్యేలా చూడాలన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముస్లింలకు రంజాన్ పండుగ వచ్చిందంటే బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఏదో ఒక రూపంలో ఆర్థికంగా చేయూతను ఇవ్వడమే కాకుండా రంజాన్ తోఫా ఇచ్చే వారమని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నారని పెండింగ్ పనులను కూడా పూర్తి చేయడం లేదని శానిటేషన్ విషయంలో అశ్రద్ధ వహించటం వల్ల దోమలు విపరీతంగా పెరిగిపోయి ప్రజలు డెంగ్యూ, మలేరియా వంటి రోగాల భారిన పడి నరకయాతన అనుభవిస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేలుకొని శానిటేషన్ డ్రైనేజీ పెండింగ్ పనులు పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్, నియోజకవర్గం మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎమ్‌డీ గౌసుద్దీన్, ఈఈ రాజేశ్వరి, డీఈ రమేష్, ఏఈ రంజిత్, వర్క్ ఇన్స్పెక్టర్ వినాయకరావు, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుల లింగాల అయిలయ్య, నాగుల సత్యం, హమీద్, సలీమ్, జాహేద్ షరీఫ్, రియాజ్, రమేష్, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



సబ్దార్‌నగర్‌లో ప్రజా సమస్యలపై పాదయాత్ర చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు.

జిహెచ్‌ఎంసి ఎన్నికల్లో మూడు కార్పొరేషన్లు మావే

-ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్

పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే దానం నాగేందర్, చిత్రంలో రాములు చౌహాన్, భారతీనాయక్ తదితరులున్నారు.

జూబ్లీహిల్స్, మార్చి 2, ప్రభాతవార్తః రానున్న జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో మూడు కార్పొరేషన్లను కాంగ్రెస్ పార్టీ హస్తగతం చేసుకోవడం ఖాయమని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. ఖైరతాబాద్ నియోజకవర్గం వెంకటేశ్వర నగర్ డివిజన్‌లో నందినగర్, నూర్‌నగర్, ఇబ్రహీంనగర్, మిథాలినగర్, దేవరకొండ బస్తీలలో డివిజన్ అధ్యక్షుడు రాములు చౌహాన్, మాజీ కార్పొరేటర్ భారతీనాయక్, బాబానాయక్‌లతో కలిసి పర్యటించారు. దాదాపు రూ. 50 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్స్, సీవరేజీ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రేటర్ హైదరాబాద్, మాల్కాజిగిరి, సైబరాబాద్ కార్పొరేషన్లలోని 300ల డివిజన్‌లలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బహుమతిగా అందిస్తామన్నారు. రంజాన్ మాసం సందర్భంగా ఒక గంట సమయం అదనంగా తాగునీటిని విడుదల చేయాలని జలమండలి సిబ్బందికి ఆయన సూచించారు. కార్యక్రమంలో మైనార్టీ అధ్యక్షుడు జావిద్, అంటోని,నాగరాజు నాయకులు పాల్గొన్నారు.

తలసానిని కలిసిన బళ్లారి మేయర్ గాదెప్ప



అడ్డగుట్ట మార్చి 2,ప్రభాతవార్త : మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో హైదరాబాద్ నగరం ఎంతో అభివృద్ధి చెందిందని,కర్నాటక రాష్ట్రంలోని బళ్లారి మేయర్ గాదెప్ప ప్రశంసించారు.రెండు రోజుల పర్యటన నిమిత్తం హైదరాబాద్ నగరానికి వచ్చిన గాదెప్ప సోమవారం జూబ్లీహిల్స్‌లోని తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసారు.తన నివాసానికి వచ్చిన మేయర్ గాదెప్పను తలసాని ఘనంగా సన్మానించారు.అనంతరం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ ను గాదెప్ప శాలువా, పూలమాలతో సత్కరించారు.ఈ సందర్భంగా గాదెప్ప మాట్లాడుతూ 10సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సింగపూర్,మలేషియా వంటి ప్రధాన నగరాలను తలపించేలా హైదరాబాద్ నగరాన్ని తీర్చిదిద్దారని,అన్నారు.

పర్యావరణ హితంగా హోలీ.. విద్యార్థుల వినూత్న ప్రయత్నం



కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. ప్రభు

చిక్కడపల్లి మార్చి 2 (ప్రభాతవార్త) : రసాయన రంగులకు స్వస్తి పలికి, ప్రకృతి సిద్ధమైన రంగులతో హోలీ జరుపుకోవాలని విద్యానగర్ లోని వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) విద్యార్థులు పిలుపునిచ్చారు. 2026 హోలీ పండుగను పురస్కరించుకుని వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో బి.ఎస్సి బిజెడ్సి బిజెడ్సి ద్వితీయ సంవత్సరం ద్వితీయ సంవత్సర విద్యార్థులు సొంతంగా సహజ రంగులను తయారు చేసి ప్రదర్శించారు.మొక్కల ఆధారిత ఉత్పత్తులతో చర్మానికి హాని కలగని రీతిలో వీటిని రూపొందించారు. పసుపుతో పసుపు రంగు, బీట్‌రూట్‌తో ఎరుపు, మోదుగ పూల నుంచి నారింజ రంగులను సేకరించారు. అలాగే బంతి, గులాబీ, జప పూల రెక్కలను ఎండబెట్టి పొడి రంగులు సిద్ధం చేశారు. పాలకూర, వేప ఆకుల నుంచి ఆకుపచ్చ రంగును తయారు చేసి ఆర్గానిక్ గులాల్ ప్రత్యేకతను చాటారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. ప్రభు మాట్లాడుతూ.. పర్యావరణాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యతని, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో పర్యావరణ స్పృహను పెంపొందిస్తాయని కొనియాడారు. విద్యార్థులను ప్రోత్సహించిన వృక్షశాస్త్ర విభాగాధిపతి డా. అనురాధ, అధ్యాపకులు డా. పద్మజ, డా. సుభాష్ రెడ్డి, షెబా రాణిలను ఆయన అభినందించారు.

బుల్డోజర్ రాజ్‌కు వ్యతిరేకంగా ప్రజాపోరాటాలు చేపట్టాలి

చిక్కడపల్లి మార్చి 2 ప్రభాతవార్త : కేంద్రంలోని మోదీ, అమిత్ షా ప్రభుత్వం సాగిస్తున్న బుల్డోజర్ రాజ్ విధానాలకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను ఉధృతం చేయాల్సిన అవసరం ఉందని సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ పొలిట్ బ్యూరో సభ్యుడు వీ శంకర్ పిలుపునిచ్చారు. సోమవారం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా అధ్యక్షతన జరిగిన తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఫాసిస్టు విధానాలను అవలంబిస్తోందని శంకర్ విమర్శించారు. కార్మిక చట్టాలను మార్చివేసి, రైతు వ్యతిరేక చట్టాలను రుద్దేందుకు ప్రయత్నిస్తోందని ధ్వజమెత్తారు. దేశవ్యాప్తంగా యూనివర్సిటీలలో విద్యార్థులపై నిర్బంధం పెరిగిందని, అక్రమ కేసులు పెడుతూ వేధిస్తున్నా విద్యార్థులు పెద్ద ఎత్తున ప్రతిఘటిస్తున్నారని తెలిపారు. మత విద్వేషాలను రెచ్చగొట్టడం ప్రజాస్వామ్యానికే ప్రమాదకరమన్నారు.

నిస్వార్థ జీవితం సర్వదా సంస్కారవంతం : పద్మభూషణ్ పి.సుశీల

నాంపల్లి, మార్చి 2 ప్రభాతవార్త : ప్రతీ మనిషి జీవితంలో తన, కుటుంబం కోసం జీవించడం చాలా ముఖ్యమని, జీవిత తొలి అంకంలో స్వార్థమున్నా తుది అంకంలో మాత్రం నిస్వార్థ జీవితం గడపాలని, ఎదుటివారి శ్రేయస్సు, సహకారం అందించడంతోనే సార్థకత వస్తుందని, కలకాలం నిలిచి ఉంటామని సుప్రసిద్ధ గాయని గానకోకిల, పద్మభూషణ్ పి.సుశీల అన్నారు. మైహోమ్ అవతార్ సీనియర్ సిటిజెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన ఆత్మీయ సత్కారంలో పి.సుశీల మాట్లాడుతూ ముందుగా ఇంత పెద్దయెత్తున సన్మానించినందుకు నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు. తొమ్మిది దశకాలు నిండిన తాను సన్మానాలకు దూరంగా ఉండాలనుకున్నా ఒత్తిడిలతో సాధ్యపడకపోవడం ఇబ్బందిగానే ఉందని, అభిమానాన్ని, అభిమానులను కాదనలేకపోతున్నానని వారికి కృతజ్ఞతలన్నారు. గత 76 ఏళ్లుగా చలనచిత్రసీమలో నేపథ్య గాయనిగా విరాజిల్లుతూ 91వ వసంతంలో గానకోకిల స్వరం కొనసాగడం తెలుగు జాతికి గర్వకారణమని శాఖ అధ్యక్షుడు రాధాకృష్ణ అన్నారు. సభకుముందు వర్ధమాన గాయకులు లక్ష్మి, శకుంతల, రామకృష్ణ, హృషికేశ్ గాత్రంలో సుశీలమ్మ ఆపాత సుమధురగీతాలు ఆహుతులను తన్మయుల్ని చేశాయి.

గానకోకిల పి.సుశీలకు ఆత్మీయ ఘనసత్కారం కావిస్తున్న రాధాకృష్ణ తదితర సంస్థ మహిళా విభాగ సభ్యులు

తెలుగు సాహిత్య చరిత్రలో సువర్ణాధ్యాయాన్ని లిఖించిన యువభారతి

- తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య వెలుదండ నిత్యానందరావు

నాంపల్లి, మార్చి 2 ప్రభాతవార్త : తెలుగు సాహిత్య చరిత్రలో యువభారతి సాహితీ సాంస్కృతిక సంస్థ సువర్ణాధ్యాయాన్ని లిఖించిందని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య వెలుదండ నిత్యానందరావు అన్నారు. యువతలో యువభారతి సాహిత్య జిజ్ఞాసను రేకెత్తించిందని ఆయన చెప్పారు. యువభారతి ఇతర సాహిత్య సంస్థలతో కలిసి తెలుగు వెలుగు సమాఖ్యగా ఏర్పడి ప్రతీనెలా మొదటి ఆదివారం నిర్వహిస్తున్న కార్యక్రమాల 18వ సమావేశంలో భాగంగా గజల్ సాహిత్య వేదికతో కలిసి యువభారతి అధ్యక్షుడు ఆచార్య ఫణీంద్ర సభాధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా ఆచార్య నిత్యానందరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సంస్థాగతంగా క్రమశిక్షణ నేర్పి ప్రజలలో చైతన్యం కలిగించడంలో యువభారతి కృషి అనితరసాధ్యమన్నారు. ఈ సందర్భంగా వందమంది కవులు వ్రాసిన గజల్స్‌ను కొరుప్రోలు మాధవరావు సేకరించి ప్రచురించిన భాగీరథి ప్రపంచ తెలుగు గజల్ గ్రంథాన్ని నిత్యానందరావు ఆవిష్కరించి విశ్రాంత న్యాయమూర్తి, సుప్రీంకోర్టు న్యాయవాది నేరెళ్ళ మాల్యాద్రికి అంకితమిచ్చారు. ఇరువింటి వెంకటేశ్వర శర్మ గ్రంథ సమీక్ష కావించారు. అనంతరం ప్రముఖ రచయిత్రి డా. ముక్తేవి భారతి చిలకమర్తి వారి హాస్యరచనలు అంశంపై ప్రధాన ప్రసంగం కావించారు. ఈ కార్యక్రమంలో ఆచార్య వంగపల్లి విశ్వనాథం, ముకుంద సుబ్రహ్మణ్యశర్మ, జీడిగుంట వెంకట్రావు, అశ్వనీకుమార్, కాకర్ల హనుమంతరావు, డా. ఎస్.నారాయణరెడ్డి, తాళ్లపల్లి మురళీధర్‌గౌడ్, పలువురు రచయితలు, కవులు పాల్గొన్నారు.

గ్రంథావిష్కరణ కావిస్తున్న నిత్యానందరావు, ఫణీంద్ర, భారతి, నేరెళ్ల మాల్యాద్రి తదితర అతిథులు

హోళీ పండగ.. కళ్ళు జాగ్రత్త

సంజీవరెడ్డి నగర్, మార్చి 2, ప్రభాతవార్త: దేశవ్యాప్తంగా ప్రజలు ఉత్సాహంగా జరుపుకునే హోళీ పండగలో రంగులు కళ్ళలోకి లేదా శరీరంలోకి చేరకూడదు అని డాక్టర్ ఎస్. రవీందర్ గౌడ్ హెచ్చరించారు. సోమవారం ఆయన ఒ ప్రకటన ద్వారా తెలియజేస్తూ.. కళ్ళలోని కార్నియా దెబ్బ తినడం, కళ్ళ దురద, శాశ్వత చూపు సమస్యలు వచ్చే అవకాశం ఉందని, కళ్ళను, శరీరాన్ని జాగ్రత్తగా కాపాడటం అత్యవసరమని అన్నారు. హోళీ సందర్భంగా కళ్ళలోకి రంగులు వెళ్లకుండా కంటి అద్దాలు వాడాలని, స్ట్రాంగ్, కెమికల్ కలిగిన రంగులను వాడరాదని తెలిపారు. సేనేర్, కోడిగుడ్డులు లేదా ఇతర హానికర పదార్థాలను రంగులలో కలపరాదని, లైట్ కలర్స్, పుష్పాలతో తయారు చేసిన సహజ రంగులను మాత్రమే వాడాలని సూచించారు. కళ్ళలో రంగులు పడిన వెంటనే పరిశుభ్రమైన నీటితో కడగాలని, సమస్య వచ్చిన వెంటనే కళ్ళ డాక్టర్‌ను సంప్రదించాలని తెలిపారు. హోళీ సందర్భంగా శంకర నేత్రాలయంలో రంగులతో గాయాలైన వారికి ఉచిత కంటి పరిశీలనలు కూడా నిర్వహించబడతాయని తెలిపారు. యువత ఈ సూచనలను పాటించడం ద్వారా హోళీ పండగను సురక్షి తంగా జరుపుకోవచ్చని తెలిపారు.

అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి కమిటీ ఎన్నికల తేదీని ప్రకటించాలి



వంజాల జ్ఞానేశ్వర్‌గౌడ్, గడ్డం లక్ష్మణ్‌గౌడ్, వై.శంకర్‌గౌడ్‌లకు వినతిపత్రం అందజేస్తున్న అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి సభ్యులు

హైదరాబాద్, మార్చి 2 ప్రభాతవార్త అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి ఎన్నికలు కాలపరిమితిలోగా పూర్తిచేయాలని గత ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు, కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు.ఈ మేరకు సోమవారం అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి చైర్మన్ పంజాల జ్ఞానేశ్వర్ గౌడ్, వైస్‌చైర్మన్ గడ్డం లక్ష్మణ్‌గౌడ్, అధ్యక్షుడు వై.శంకర్‌గౌడ్‌లకు వారు వినతిపత్రం అందజేశారు.ఈ నేతలకు వినతి పత్రం అందజేసినవారిలో తొలుపునూరి కృష్ణాగౌడ్, చింతల శ్రీనివాస్‌ముదిరాజ్, మోర శ్రీరాములు ముదిరాజ్, బి.మన్‌మోహన్‌గౌడ్, కెంచె చంద్రశేఖర్, ఎడ్ల శ్రీధర్‌రెడ్డి, ఎస్.సంజీవచారి, కూన అశోక్‌కుమార్, ఎస్.కృష్ణారెడ్డి, పంజాల చంద్రశేఖర్‌గౌడ్, ఆర్.కపిల్‌దేవ్, అచ్చుని రమేష్, వి.మహేందర్‌రెడ్డిలు ఉన్నారు.అంబర్‌పేట దేవస్థాన సేవా సమితి కమిటీ పదవీ కాలం కేవలం 24 రోజులు మాత్రమే మిగిలి ఉందని, వెంటనే కమిటీకి ఎన్నికల తేదీని ప్రకటించడానికి చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ప్రస్తుత కమిటీ మూడేళ్ల పదవీకాలం ఈ ఏడాది మార్చి 26వ తేదీతో పూర్తికానుందని, కావున వెంటనే కమిటీ ఎన్నికల నిర్వహణ ప్రారంభించాలని వారు జ్ఞానేశ్వర్‌గౌడ్, గడ్డం లక్ష్మణ్‌గౌడ్, శంకర్‌గౌడ్‌లకు విజ్ఞప్తి చేశారు.

4న సాలార్‌జంగ్ మ్యూజియంకు సెలవు

చార్మినార్,మార్చి 2 ప్రభాతవార్త : హోళీ పండుగ సందర్భంగా మార్చి నెల 4వ తేదీన సాలార్‌జంగ్ మ్యూజియంకు సెలవు ప్రకటించారు.బుధవారం సాలార్‌జంగ్ మ్యూజియం మూసి వేసి ఉంటుందని తిరిగి 5వ తేదీన సాలార్‌జంగ్ మ్యూజియం యదావిధిగా పని చేస్తుందని మ్యూజియం అడ్మిస్ట్రేటివ్ కమ్ అకౌంట్ ఆఫీసర్ గంగు నా యక్ తెలిపారు.

ఆర్టీసీ టిక్కెట్ ధరల పెంపును రద్దు చేయాలి

జూబ్లీహిల్స్, మార్చి 2, ప్రభాతవార్తః ఆర్టీసీ టి-24 టిక్కెట్ ధరలను వెంటనే తగ్గించుకోవాలని సోషలిస్టు యూనిటీ సెంటర్ ఫర్ ఇండియా(కమ్యూనిస్టు) పార్టీ డిమాండ్ చేసింది. పెరుగుతునన నిత్యావసరాలతో ఇప్పటికే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఇలాంటి సమయంలో ప్రజారవాణా ఛార్జిలను పెంచడం ఆర్థిక భారం అవుతుందని ఎస్‌యూఎస్ఐ(సి) జిల్లా కార్యదర్శి తేజ అన్నారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే సాధారణ ఉద్యోగులు, చిన్నవ్యాపారులు, విద్యార్థులు, కూలిపని చేసుకొనే కార్మికులపై టీ-24 ఛార్జీల పెంపుదల తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. సీనియర్ సిటిజన్స్ టిక్కెట్ ధరను రూ. 110 నుంచి రూ. 120కి, చిన్నారుల టిక్కెట్ ధరను రూ. 90 నుంచి రూ. 110కి, టీ-24 టిక్కెట్ ధరలను రూ. 130 నుంచి రూ. 150కి పెంచారని, వీటిని వెంటనే తగ్గించాలన్నారు. ఇది సామాన్య ప్రజలపై మోయలేని భారాన్ని మోపుతుందన్నారు. ప్రజారవాణాను విస్తృతపరిచి లాభాపేక్షతో కాకుండా ప్రజాసేవ భావంతో నిర్వహించాలని డిమాండ్ చేశారు.

జహనుమాలో ఇఫ్తార్ విందు



ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ హుస్నే నీపాషా

చార్మినార్,మార్చి 2 ప్రభాతవార్త : రంజాన్ మాసం సందర్భంగా సోమవారం పాతబస్తీ జహనుమాలోని యాసిన్ ఫంక్షన్ హాల్‌లో ఇఫ్తార్ విందు జరిగింది.ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ హుస్నే నీపాషా మాట్లాడుతూ ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకని తెలిపారు.పాతబస్తీకి చెందిన పలువురు మాజీ కార్పొరేటర్లు,ఎంఐఎం నాయకులు పాల్గొన్నారు

ఇకపై ఆదివారం కూడా ఫిర్యాదుల పరిష్కారం

కుత్బుల్లాపూర్, మార్చి2 ప్రభాతవార్త గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ మున్సిపల్ సర్కిల్ కార్యాలయాలలో ఆదివారం కూడా పన్నుల విభాగం ఫిర్యాదులను స్వీకరించి వాటిపరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టనున్నట్లు జీడిమెట్ల సర్కిల్ డిప్యుటీ కమిషనర్ డి.శంకర్‌సింగ్ తెలిపారు. కుత్బుల్లాపూర్ జోన్ పరిధిలోని అన్ని సర్కిళ్లలోని పన్నుల విభాగం ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కారం తక్షణం అమలుచేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. మార్చినెలలో 8,15, 22, 29తేదీలలో వచ్చే అదివారాలలోనూ ఆస్తిపన్ను పరిష్కారంతోపాటు ఆస్తిపన్ను సంబందించిన ఫిర్యాదులపై ఆదివారం ఉదయం 10గంటల నుండి 1వంటిగంటవరకు పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.

అక్రమ నిర్మాణంపై కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్‌కు ఫిర్యాదు

తక్షణ విచారణకు ఆదేశం

కుత్బుల్లాపూర్, మార్చి2 ప్రభాతవార్త జీడిమెట్ల సర్కిల్ షాపూర్‌నగర్ హెచ్ఎంటి సొసైటీలో తన ఇంటిపక్కన నిర్మించిన అక్రమ బహుళ అంతస్థుల భవనంతో తనకు ప్రాణహాని వుందని కుత్బుల్లాపూర్ జోన్ అధికారి పింకేశ్‌కుమార్‌కి బాదితులు ఫిర్యాదు చేశారు. సోమవారం కుత్బుల్లాపూర్ జోన్ కమిషనర్‌కు ఫిర్యాదు చేయగా సంబందిత టౌన్‌ప్లానింగ్ విభాగానికి ఫిర్యాదును పంపించి వెంటనే విచారణ చేసి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఫిర్యాదుదారుడు పప్పిరెడ్డి సురేందర్‌రెడ్డికి విచారణ అనంతరం నిర్ణయం తీసుకుంటామని హామీఇచ్చినట్లు తెలిపారు.

చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి

చాంద్రాయణగుట్ట, మార్చి 2, ప్రభాతవార్త : ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఒక గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన బండ్లగూడ పోలీసుస్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గత నెల 26వ తేదీ రాత్రి బండ్లగూడ ఎంఎంకాలనీ ప్రాంతంలోని ఒక ప్రైవేటు కళాశాల సమీపంలో సుమారు 55 ఏళ్ళ వయసుగల ఒక వ్యక్తి అపస్మారకస్థితిలో పడి ఉన్నాడన్న డైల్ 100 సమాచారం మేరకు బ్లూకోల్ట్స్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. బాధితుడిని అత్యవసర వాహనంలో ఉస్మానియాకు తరలించారు. చికిత్స పొందుతూ గత నెల 27వ తేదీ మధ్యాహ్నం మృతి చెందాడు. ఈ మేరకు ఉస్మానియా ఆసుపత్రి నుండి పోలీసులకు సమాచారం అందింది. మృతుడి వంటిపై నీలిరంగు గళ్ళ తెలుపు చొక్కా, నలుపు రంగు ప్యాంటు ధరించి ఉన్నాడని, అతని సమాచారం తెలిసిన వారు బండ్లగూడ పోలీసులను సంప్రదించాలని పోలీసులు సూచించారు. కేసు దర్యాప్తులో ఉంది.

లాలాగూడలో బ్లేడ్‌లతో దాడి.. ఇద్దరు యువకులు అరెస్ట్

తార్నాక, మార్చి 2 ప్రభాతవార్త : మద్యం మత్తులో ఓ యువకుడిపై బ్లేడ్‌తో దాడి చేసిన ఘటన లాలాగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి ఇద్దరు యువకులను పోలీసులు అరెస్ట్ చేసి సోమవారం రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం.. అడ్డగుట్ట ప్రాంతానికి చెందిన జాన్ (19), ఎస్.కే. షాకీర్ (19) స్నేహితులు. తుకారాంగేట్ రియో పాయింట్ వద్ద అదే ప్రాంతానికి చెందిన గోపీచంద్ అనే యువకుడు తన స్నేహితుడితో మాట్లాడుతున్న సమయంలో మద్యం సేవించి అక్కడికి వచ్చిన జాన్, షాకీర్‌లు అతనితో వాగ్వాదానికి దిగారు. మాటామాటా పెరగడంతో ఘర్షణకు దారితీసింది.ఈ క్రమంలో షాకీర్ తన జేబులో ఉన్న బ్లేడ్‌తో గోపీచంద్‌పై దాడి చేయగా, అతని చేతికి గాయమైంది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని గాయపడిన యువకుడిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అనంతరం దాడికి పాల్పడిన ఇద్దరినీ అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు.

గస్తీపై స్థానికుల ఆగ్రహం.... ప్రధాన రోడ్డులో అరగంటకు పైగా హంగామా కొనసాగినా గస్తీలో ఉన్న పోలీసులు స్పందించలేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గాయపడిన వ్యక్తి ఫిర్యాదు చేసిన తరువాతే పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారని ఆరోపించారు.అలాగే లాలాపేట ప్రాంతం లో గంజాయి వినియోగం, అసాంఘిక కార్యకలాపాలు పెరుగుతున్నాయని, లాలాగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్న ట్లు తెలిపారు.

దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి

వినతిపత్రం అందజేస్తున్న పాలభిందెల శ్రీనివాస్

నిజాంపేట్, మార్చి 2, ప్రభాతవార్త

నిజాంపేట్ సర్కిల్ పరిధిలో దోమల సమస్య తీవ్రరూపం దాల్చుతోందని, వెంటనే నివారణ చర్యలు చేపట్టాలని సిపిఐ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమంలో సోమవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని చెరువులు, కుంటలు గుర్రపు డెక్కలతో నిండిపోవడంతో దోమలు విపరీతంగా పెరుగుతున్నాయని తెలిపారు. దోమల పెరుగుదల వల్ల ప్రజలు వివిధ వ్యాధులకు గురయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు తక్షణమే చెరువులు, కుంటలను శుభ్రపరిచి, ఫాగింగ్, ఇతర నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. సమస్యను నిర్లక్ష్యం చేస్తే ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున నిరసనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పొన్నకంటి దస్తగిరి, పి. కవిత, శివరెడ్డి పాల్గొన్నారు.

ఖైరతాబాద్ ప్రజలకు అసౌకర్యం కలగకుండా అభివృద్ధి పనులు చేపట్టాలి

ఖైరతాబాద్, మార్చి 2 (ప్రభాతవార్త):

ఖైరతాబాద్ నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులు, ప్రజాప్రతినిధులపై ఉందని స్థానికులు కోరుతున్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతంగా పేరొందిన ఖైరతాబాద్‌లో ప్రాథమిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడుతున్నారు. ప్రధానంగా మురికి కాలువలను నిరంతరం శుభ్రపరచడం, డ్రైనేజీ వ్యవస్థను బలోపేతం చేయడం, అవసరమైన చోట్ల రోడ్ల మరమ్మతులు చేపట్టడం, వీధి దీపాలు సక్రమంగా వెలిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అలాగే అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులు, పార్కులు, కమ్యూనిటీ హాళ్ల వంటి సామాజిక మౌలిక వసతులను అభివృద్ధి చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అదేవిధంగా వేసవి దృష్ట్యా పలుకూడళ్లలో, ప్రధాన చౌరస్తాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలకు తాగునీటి సదుపాయం కల్పించాలని సూచిస్తున్నారు. ఇప్పటికైనా కనీస అవసరాలపై సమగ్రంగా సమాలోచించి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తేనే సమస్యలు పరిష్కారమవుతాయని వారు పేర్కొన్నారు.

విద్యార్థులు ఉన్నత విద్యనభ్యసించి మంచి స్థాయికి చేరుకోవాలి : డాక్టర్ కోట నీలిమ

విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేసి దృశ్యం

సంజీవరెడ్డి నగర్, మార్చి 2, ప్రభాతవార్త:

విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో మంచి స్థాయికి చేరుకోవాలని పీసీసీ వైస్ ప్రెసిడెంట్, సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ సూచించారు. సోమవారం సనత్ నగర్ డివిజన్‌లో సీనియర్ నాయకుడు ప్రమోద్ తండ్రి నాగభూషణం, సోదరుడు బాలరాజ్ జ్ఞాపకార్థం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కోట నీలిమ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పేదరికాన్ని అధిగమించి విద్యలో రాణించినప్పుడే భవిష్యత్ ఉజ్వలమవుతుందన్నారు. సమాజంలో జీవితాలను మార్చేది చదువేనని, విద్యకు కులం, మతం, జాతి అనే తేడాలు ఉండవని వివరించారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలు సాధించి అందరి మన్ననలు పొందాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రమోద్ తదితర నాయకులు పాల్గొన్నారు.

5 నుంచి 'పునరాలోచన చిత్రాలు సోలో కళల ప్రదర్శన'

సమావేశంలో మాట్లాడుతున్న నరేంద్రనాథ్

సైఫాబాద్, మార్చి 2 ప్రభాతవార్త: మాధపూర్, కావూరి హిల్స్‌లోని స్టేట్ గ్యాలరీ ఆర్ట్స్‌లో ఈ నెల 5వ తేదీ నుంచి 9వ తేదీ వరకు 'పునరాలోచన చిత్రాలు సోలో కళల ప్రదర్శన' నిర్వహిస్తున్నామని ప్రముఖ చిత్రకారుడు లోగిశెట్టి నరేంద్రనాథ్ తెలిపారు. తాను వేసిన పెయింటింగ్స్ అర్ధశతాబ్దం పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ప్రదర్శన నిర్వహిస్తున్నామని ఆయన చెప్పారు. సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రముఖ చిత్రకారుడు శ్రీనివాస్‌తో కలిసి ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రభుత్వ మాజీ సలహాదారు, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి డా.కె.వి.రమణాచారి పాల్గొంటారని, అలాగే గౌరవ అతిథులుగా పద్మశ్రీ ప్రొఫెసర్ యాదగిరిరావు, ప్రముఖ శిల్పి డా.జి.వై.గిరి, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా జాయింట్ జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ పాల్గొంటారని ఆయన తెలిపారు. గ్రాఫిక్స్, డ్రాయింగ్స్, యాక్రిలింగ్, వాటర్ కలర్ ల్యాండ్ స్కేప్, ఆయిల్ పెయింటింగ్స్ ప్రదర్శిస్తున్నామని, ప్రదర్శన ప్రతి రోజు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 7 వరకు కొనసాగుతుందని ఆయన వివరించారు. తాను వేసిన చిత్రాలకు జాతీయ అవార్డులు లభించాయని గుర్తు చేశారు.

ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి : ఉదయ్ యాదవ్


అడ్డగుట్ట బంగారు మల్లన్న దేవాలయం అభివృద్ధికి ఆర్థిక సహాయం చేస్తున్న బిజెపి నేత ఉదయ్ యాదవ్

అడ్డగుట్ట, మార్చి2 ప్రభాతవార్త: అడ్డగుట్టలో ప్రసిద్ధిగాంచిన శ్రీ బంగారు మల్లన్న స్వామి దేవాలయం అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని బిజెపి నేత గెల్లు ఉదయ్ యాదవ్ తెలిపారు. సోమవారం ఆలయ అభివృద్ధికి 25 వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు చంద్రయ్య యాదవ్, అంజయ్య యాదవ్, అశోక్ యాదవ్, గట్టు మల్లయ్య, వెంకటేశ్ యాదవ్, బొట్టు మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

చెరువు అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి : ఆకుల సతీష్

అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఆకుల సతీష్

నిజాంపేట్, మార్చి 2, ప్రభాతవార్త

మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా బాచుపల్లి ప్రాంతంలోని కోమటికుంట సరస్సు ఎఫ్టిఎల్, బఫర్ జోన్‌లో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆకుల సతీష్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్‌కు ఆకుల సతీష్ సోమవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ బాచుపల్లిలోని కోమటికుంట సరస్సు ఒక గుర్తింపు పొందిన జలాశయం అని, దాని పూర్తి నిల్వ స్థాయి ఎఫ్టిఎల్, బఫర్ జోన్ ప్రాంతాలు చట్టపరంగా రక్షించబడాల్సినవని తెలిపారు. అయితే ఓ నిర్మాణ సంస్థ బ్లాకులు 8, 9 నిర్మాణాలను ఎఫ్టిఎల్, బఫర్ జోన్ పరిధిలో చేపట్టినట్లు గతంలో నిర్వహించిన సంయుక్త అధికారిక పరిశీలనల్లో వెల్లడైందన్నారు. ఈ విషయంపై సంబంధిత శాఖలు రెండు సార్లు తనిఖీలు నిర్వహించి నివేదికలు సమర్పించాయని, అలాగే బాచుపల్లి పోలీస్ స్టేషన్‌లో రెండు క్రిమినల్ కేసులు కూడా నమోదు చేయబడ్డాయని తెలిపారు. హైకోర్టు 09.09.2025న ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం హైడ్రా, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు రికార్డుల పరిశీలన, పునఃసర్వే, సరిహద్దుల గుర్తింపు చేసి అక్రమ నిర్మాణాలపై మూడు నెలల్లో చర్యలు పూర్తి చేయాలని ఆదేశించిందన్నారు. అయితే ఇప్పటివరకు తుది డీమార్కేషన్ లేదా సర్వే పూర్తిచేయకపోవడమే కాకుండా అక్రమ నిర్మాణాలపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. అదేవిధంగా హెచ్‌ఎండిఏ కమిషనర్ సెప్టెంబర్ నెలలో ఇచ్చిన ఆదేశాల ప్రకారం రివైజ్డ్ ఎన్వోసీ లేకుండా బ్లాకులు 8, 9 నిర్మాణాలు కొనసాగుతున్నాయని, సాగునీటి, రెవెన్యూ శాఖల తప్పనిసరి ఎన్‌ఓసిలు లేకుండానే పనులు సాగుతున్నాయని తెలిపారు. ఇది చట్టపరమైన నిబంధనల ఉల్లంఘన మాత్రమే కాకుండా న్యాయస్థాన ఉత్తర్వులకు విరుద్ధమని అన్నారు. ఇప్పటికైనా రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు చెరువు ఎఫ్టిఎల్, బఫర్ జోన్‌లో రివైజ్డ్ ఎన్‌ఓసి లేకుండా జరుగుతున్న బ్లాకులు 8, 9 నిర్మాణాలను తక్షణమే నిలిపివేసి, కోమటికుంట చెరువును పరిరక్షించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అరుణ్ రావు, శ్రీనివాస్, ఈశ్వర్ రెడ్డి, ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

దైనందిన జీవితానికి అద్దంపట్టిన రాఘవ రాజీవ రాగాలు : ఆచార్య కొలకలూరి ఇనాక్

రవీంద్రభారతి, మార్చి 2 ప్రభాతవార్త : మానవ దైనందిన జీవితానికి ప్రముఖ కవయిత్రి జి.రాఘవ రాజ్యలక్ష్మి రచించిన రాఘవ రాజీవ రాగాలు కవితల పుస్తకమని కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. రాఘవ రాజీవ రాగాలు కవితా పుస్తకంలో 72 కవితలు 116 పేజీలున్నాయని, ప్రతీ ఒక్కరూ తప్పక చదవాల్సిన మంచి పుస్తకమని ఇనాక్ అన్నారు. ఈ కవితల్లో చాలా సులువు, తేలికగా సుకుమార భావజాలంతో ప్రస్ఫుటమవుతుందని తెలిపారు. ముఖ్యంగా వివాహ వ్యవస్థలోని అన్ని అంశాలు, దైవభక్తి, దేవుడి పూజలు, సంప్రదాయ బంధం, బలం, శక్తి, ఆసక్తి, మనిషిని మనిషిగా ప్రేమించడం.. మానవత్వాన్ని ఆదరించడం తదితర విషయాలు ఇమిడి ఉన్నాయని ఆయన తెలిపారు. ఈ పుస్తకం చదివితే రచయిత్రిపై అభిమానం, ఆత్మీయత, మంచిస్నేహ స్వభావం ఏర్పడుతుందని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో ఎం.వి.వి.టి. ఆశీష్ ఇంటర్నేషనల్ కల్చరల్ ఆర్గనైజేషన్, అశీష్ సాహిత్య సామాజ సేవా ట్రస్ట్, సాహితీ వీణా కుసుమాలు సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో ప్రముఖ కవి రామకృష్ణ చంద్రమౌళి సభాధ్యక్షతన మధ్యాహ్నం జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ ఉపాధ్యక్షుడు ఆచార్య కొలకలూరి ఇనాక్ విశిష్ట అతిథులు కొలకలూరి ఆశాజ్యోతి, డా. వి.డి.రాజగోపాల్, మనోహర్‌రెడ్డి, సత్యవీణ, దీపక్ న్యాతి, కాంతికృష్ణ, ఎన్.కృష్ణ, మురళి, కవయిత్రి జి.రాఘ వ రాజ్యలక్ష్మి తదితరులతో కలిసి రాఘవ రాజీవ రాగాలు పుస్తకాన్ని ఆవిష్కరించి రచయిత్రిని ఎంతగానో అభినందించారు.

ఇంటి వద్దకే సీతారామ కళ్యాణ తలంబ్రాలు : ఆర్ఎం.సుచరిత

జెబిఎస్‌లో సీతారాముల కళ్యాణం తలంబ్రాలు పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఆర్టీసి ఆర్.ఎం.సుచరిత

కంటోన్మెంట్, మార్చి 2 ప్రభాతవార్త: భద్రాచలంలో ప్రసిద్ధిగాంచిన సీతారామ కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకొని భక్తులు కళ్యాణానికి స్వయంగా హాజరు కాలేని వారి ఇంటికి రూ.151 చెల్లిస్తే సీతారామ కళ్యాణ తలంబ్రాలు వచ్చేందుకు సదుపాయం కల్పించామని ఆర్టీసీ సికింద్రాబాద్ రిజినల్ మేనేజర్ సుచరిత తెలిపారు. సోమవారం జూబ్లీ బస్టేషన్‌లో భద్రాద్రి సీతారామ కళ్యాణ గోడ పత్రికను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్.ఎం.మాట్లాడుతూ ఆర్టీసీ లాజిస్టిక్స్ విభాగం ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణ తలంబ్రాలను భక్తు ఇంటి వద్దకే చేరవేసే కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆమె తెలిపారు. ఆసక్తి గల భక్తులు 151 రూపాయలు చెల్లించి తలంబ్రాలను బుక్ చేసుకోవాలని ఆమె తెలిపారు. మరిన్ని వివరాల కోసం 9154298820, 9154298831, 91542395529 నెంబర్లను సంప్రదించి బుక్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఆర్.ఎం.లు పవిత్ర, అపర్ణ కళ్యాణి, ఏటీఎం ఇషాక్ బిన్, మహ్మద్, కె.బాల్‌రాజ్.అనీల్ కుమార్, రాజుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే

లర్నింగ్ ట్రీ స్కూల్ వార్షికోత్సవ వేడుకల్లో చిన్నారులకు బహుమతులు అందజేస్తున్న జూబ్లీహిల్స్ శాసనసభ్యులు నవీన్ యాదవ్.

యూసుఫ్‌గూడ, మార్చి 2, ప్రభాతవార్త :

విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని జూబ్లీహిల్స్ శాసనసభ్యులు నవీన్ యాదవ్ అన్నారు. మోతీనగర్ ప్రాంతంలోని లర్నింగ్ ట్రీ స్కూల్ 11వ వార్షికోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. చిన్నారులకు నిర్వహించిన పలు ఆటల పోటీలు, పలు కార్యక్రమాలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ జీవీ ప్రియాంక, డైరెక్టర్ రెడ్డి విజయ్ బాబు, డాక్టర్ కల్లెమ్ శ్రీనివాసరెడ్డి, అశ్విన్‌కుమార్, ప్రభాకర్ యాదవ్, విజయ్ యాదవ్, రాఘవాచారి తదితరులు పాల్గొన్నారు.

మైనంపల్లిని కలిసిన మధుసూదన్ రాజ ముదిరాజ్



పేట్ బషీరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జీడిమెట్ల 132 డివిజన్ తెలంగాణ ఉద్యమ నాయకుడు బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గుమ్మడి మధుసూదన్ రాజు ముదిరాజ్ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీని వదిలి కొలను హనుమంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సోమవారం మైనంపల్లి హనుమంతు రావును కలిసి, రాజకీయ సమన్వయం ప్రజాసేవలో తదుపరి సహకారంపై చర్చించారు.

పారిశ్రామిక వాడలో నేషనల్ సేఫ్టీ డే కార్మికులతో ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

జీడిమెట్ల, మార్చి 2, ప్రభాతవార్త పరిశ్రమలలో భద్రత. ప్రమాదాలపై కార్మికుల కార్మికులలో అవగాహన కల్పించేందుకు నేషనల్ సేఫ్టీ వారోత్సవాలు నిర్వహిస్తున్నారు ఇందులో భాగంగా సోమవారం జీడిమెట్ పారిశ్రామిక వాడలో వివిధ కంపెనీల కార్మికులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. కార్మికులు శిక్షణ కలిగి ఉండాలని విధి నిర్వహణలో ప్రమాదాలపై సరైన జాగ్రత్తలు పాటించాలని పలువురు వ్యక్తులు పేర్కొన్నారు.

అర్చకుల సమస్యల పరిష్కారానికి ధర్మవాణి

ధర్మదాయ కమీషనర్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన హనుమంతరావును సన్మానిస్తున్న ఉద్యోగుల నాయకులు కొండూరికృష్ణమాచారి

గన్‌ఫౌండ్రి, మార్చి 2ప్రభాతవార్త: దేవాదాయ-ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో ధర్మవాణి కార్యక్రమాన్నిప్రవేశ పెట్టడం సంతోషదాయకమని అర్చక ఉద్యోగ జె.ఎ.సి కన్వీనర్ పరాశరం రవీంద్రాచార్యులు, ఉద్యోగ సంఘం అధ్యక్షులు కాందూరి కృష్ణమాచార్యులు, అగ్నిహోత్రం చంద్రశేఖర్‌శర్మ, గంగు ఉపేంద్రలు అన్నారు. ధర్మాదాయ శాఖలో నూతనంగా కమీషనర్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన హనుమంతరావును, ఆర్చక ఉద్యోగుల సంఘాల ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దేవాలయ చరిత్రలో మొట్ట మొదటిసారిగా అర్చకులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి "ధర్మవాణి"అనే వినూత్న కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం విశేషమన్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు అనేక మంది అర్చకులు, దేవాదాయ శాఖ ఉద్యోగులు కమీషనర్ కార్యాలయంలో తమ సమస్యలను నేరుగా వినిపించారు. కమీషనర్ సమక్షంలోనే అనేక సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను సత్వర పరిష్కారానికి అదేశించడం గమనార్హమన్నారు. అయితే సమస్యలను ఇంత సానుభూతితో, చిత్తశుద్ధితో స్వీకరించి వెంటనే కమీషనర్ పరిష్కరించడం పట్ల ఎంతో సంతోషమన్నారు. అర్చక సమాజంలో ఆనంద వాతావరణం నెలకొందన్నారు. అర్చక ఉద్యోగ జెఎసి తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

హరిహర అయ్యప్ప స్వామి తృతీయ వార్షికోత్సవంలో అన్నదానం

భక్తులకు అన్నవితరణ చేస్తున్న దృశ్యం

పేట్ బషీరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త

శ్రీ రాఘవేంద్ర నగర్ కాలనీలోని శ్రీ హరిహర అయ్యప్ప స్వామి దేవాలయం తృతీయ వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కె.పి. వివేకానంద ప్రత్యేక అతిథిగా హాజరై, కుంట సిద్ధిరాములు, బచ్చ జ్ఞానేశ్వర్, సమ్మయ్య నేత, సృజన్ కాలనీ అధ్యక్షుడు నారాయణతో పాటు వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి స్వామిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాదంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

జీడిమెట్ల సర్కిల్‌కు ప్రజాసమస్యల వెల్లువ


జీడిమెట్ల సర్కిల్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న జీడిమెట్ల సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శంకర్‌సింగ్

కుత్బుల్లాపూర్, మార్చి2 ప్రభాతవార్త

కుత్బుల్లాపూర్ జోన్ ఏర్పడ్డ తరువాత ఇప్పుడిప్పుడే యంత్రాంగం ఫిర్యాదుల స్వీకరణను తిరిగి ప్రారంభించింది. సోమవారం కుత్బుల్లాపూర్ జోన్ పరిదిలోని వివిధ విభాగాల నుండి ఫిర్యాదు లను స్వీకరించారు. జీడిమెట్ల సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డి. శంకర్‌సింగ్ అధ్యక్షతన నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం ఆరు ఫిర్యాదులు వివిధ విభాగాలనుండి వచ్చాయి. జిహెచ్ఎంసి కుత్బుల్లాపూర్ జోన్ పరిధిలోని జీడిమెట్ల సర్కిల్ టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబందించి ఒకఫిర్యాదు, యుబిడి విభాగంకు ఒకటి, సానిటేషన్ విభాగానికి రెండు, రెవెన్యూ విభాగానికి సంబందించి రెండు మొత్తం ఆరు ఫిర్యాదులు అందాయి.

గాజులరామారం సర్కిల్ ....

గాజులరామారం సర్కిల్ డిప్యుటీ కమిషనర్ శ్రీపాద రామేశ్వర్ అధ్యక్షతన సోమవారం ప్రజావాణి గాజులరామారం సర్కిల్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. వివిధ విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది ప్రజావాణిలో పాల్గొనగా సర్కిల మొత్తానికి వివిధ విభాగాలకు చెందిన ఎనమిది ఫిర్యాదులు నమోదయ్యాయి. వీటిలో టౌన్‌ప్లానింగ్ విభాగానికి మూడుఫిర్యాదులు, ఎలక్ట్రికల్ విభాగానికి రెండు ఫిర్యాదులు, పారిశుధ్య విభాగానికి మూడు ఫిర్యాదులు నమోదయినట్లు గాఉలరామారం సర్కిల్ ఉపకమిషనర్ శ్రీపాద రామేశ్వరావు తెలిపారు. వీటిని సమస్యల ప్రాతిపదికన వెంటనే పరిషరించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.

రాజ్యసభలో మాదిగలకు స్థానం కల్పించాలి : ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్ మాదిగ

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు డా. గోవిందు నరేష్

సికింద్రాబాద్, మార్చి 2 ప్రభాతవార్త:

రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగ సామాజిక వర్గానికి ప్రస్తుతం భర్తీ కాబోతున్న రాజ్యసభ స్థానాలలో కాంగ్రెస్ మాదిగలకు ఒక స్థానం ఇవ్వాలని, గత లోక్ సభ ఎన్నికల్లో ఒక్క టికెట్ కూడా ఇవ్వకుండా మాదిగలకు చేసిన అన్యాయాన్ని ఇప్పటికైనా సరిదిద్దుకోవాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు డా. గోవిందు నరేష్ మాదిగ, ఎంఎస్‌పి రాష్ట్ర కోఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి మాదిగలు డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రం నుండి మాదిగలకు పార్లమెంట్‌లో రాజకీయ ప్రాతినిధ్యం లేకుండా కుట్రలు చేస్తుందని అన్నారు. ప్రస్తుతం తెలంగాణ నుండి పార్లమెంట్‌లో ఓసీలకు, బీసీలకు, ఎస్టీలకు, ఎస్సీలలో మాలలకు ప్రాతినిధ్యం ఉందని అన్నారు. కానీ ప్రాతినిధ్యం లేని కులం మాదిగలు మాత్రమే అని అన్నారు. ఇప్పటికే రాజ్యసభలో ప్రాతినిధ్యం కలిగి ఉన్న రెడ్డి, బీసీ సామాజిక వర్గానికి ఇచ్చే బదులు అసలే రాజకీయ ప్రాతినిధ్యం లేని మాదిగలకు ఇవ్వడం ద్వారా కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం పాటించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం బర్తీ అవుతున్న రెండు రాజ్యసభ స్థానాల్లో ఒకటి మాదిగలకు కేటాయించే విధంగా అధిష్టానాన్ని ఒప్పించి న్యాయం చేయాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీదనే ఉందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎంఎస్పి హైదరాబాద్ జిల్లా అధికార ప్రతినిధి దప్పు మల్లికార్జున్ మాదిగ ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా ఎంఎస్పి అధ్యక్షుడు టివి నరసింహ మాదిగ, ఆర్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామరపు శ్రీనివాస్ మాదిగ, జిల్లా ఉపాధ్యక్షుడు ఇటిక శ్రీ కిషన్ మాదిగ, ఎంఎంఎస్ నాయకురాలు అంబిక శ్రీ మాదిగ, ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ జిల్లా నాయకులు నరవ దాసు మాదిగ, దవ శివ ప్రసాద్ మాదిగ, ఎడ్లరుద్రి మాదిగ, శ్రీనివాస్ హోలీ దాసరి, వనం నర్సింగ్ రావు మాదిగ, తుమల శివ ప్రసాద్ మాదిగ, దప్పు మహేష్ మాదిగ, ఐతపక్క హరి మాదిగ పాల్గొన్నారు.

పాతబస్తీలో హోలీ దహన కార్యక్రమాలు

కార్యక్రమంలో పాల్గొన్న సతీష్ కుమార్

చార్మినార్, మార్చి 2 ప్రభాతవార్త : హోలీ పండుగ సందర్భంగా హైదరాబాద్ పాతబస్తీలోని పలు ప్రాంతాలలో సోమవారం రాత్రి హోలీ దహన కార్యక్రమాలు జరిగాయి. కామాటిపుర పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాలలో హోలీ దహన కార్యక్రమాలను నిర్వహించారు. అక్కన్న మాదన్న శ్రీ మహంకాళీ మందిరం ఆవరణలో సోమవారం రాత్రి హోలీ దహన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఎ.సతీష్ కుమార్, గోపాల్, సాయి కిరణ్, విశాల్, రాజు, గోపాల్ మహరాజ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు. ఘాన్సీ బజార్ డివిజన్ పరిధిలోని పలు బస్తీలలో పలు సంస్థలు హోలీ దహన కార్యక్రమాలు జరిగాయి. కాగా ది హైదరాబాద్ కట్‌పీస్ క్లాథ్ మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం చార్‌కమాన్‌లోని అగర్వాల్ కళాశాలలో అత్యంత వైభవంగా హోలీ వేడుక జరిగింది. వస్త్రాల వ్యాపారులు రంగులు చల్లుకుని హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

హోళీలో జాగ్రత్తలు పాటించాలి

ముషీరాబాద్ యూపిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ మనోజ్‌రెడ్డి

ముషీరాబాద్, మార్చి 2, ప్రభాతవార్త: హోళీ పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని ముషీరాబాద్ యూపీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ మనోజ్‌రెడ్డి సూచించారు. సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ హోళీ పండుగ వివిధ రంగుల మధ్య ఆనందం, ఐక్యత, సంతోషాలతో జరుపుకునే ఉత్సవమని, అయితే సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే హోళీ రంగుల వల్ల ప్రమాదాలబారిన పడే అవకాశం ఉందని హెచ్చరించారు. హోళీ రంగులలో తక్కువ ధరలో లభించే సింథటిక్ రంగుల్లో సీసం, పాదరసం, అస్బెస్టాస్ వంటి హానికరమైన రసాయనాలు ఉండే అవకాశం ఉందని, ఇవి మన చర్మం, జుట్టుపై ప్రతికూల ప్రభావం చూపవచ్చునని అన్నారు. హోళీ ఆడే ముందు కొద్దిపాటి జాగ్రత్తలు పాటిస్తే పండుగను ఎటువంటి నష్ట భయం లేకుండా ఆనందంగా జరుపుకోవచ్చునని అన్నారు. రంగులతో ఆడే ముందు చర్మానికి కొబ్బరినూనె వంటి సహజ నూనెలను శరీరం మొత్తం రాసుకోవాలని, పెదవులపై పెట్రోలియం జెల్లీ రాయాలని, జుట్టుకు కూడా నూనె రాసి, పైకి కట్టుకోవాలని, రంగులు కళ్లల్లో పడకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. హోళీ పండుగను ఇటువంటి చిన్న చిన్న జాగ్రత్తలు పాటిస్తూ ఆనందంగా, సురక్షితంగా జరుపుకోవాలని అన్నారు.

ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

అడ్డగుట్ట, మార్చి 2 ప్రభాతవార్త:

తెలంగాణలోని ఆలయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని పీసీసీ వైస్ ప్రెసిడెంట్, సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ అన్నారు. సోమవారం మొండా మార్కెట్ పంచముఖి హనుమాన్ ఆలయ పునర్నిర్మాణ పనుల ప్రారంభం నేపథ్యంలో ఆలయ చైర్మన్, స్థానిక నాయకులతో కలిసి ప్రత్యేక పూజ చేశారు. ఈ సందర్భంగా వారికి వేదపండితులు మేళతాళాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కోట నీలిమ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆలయాల అభివృద్ధికి పూర్వ వైభవం తీసుకొస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే అన్ని ఆలయాలను కోట్ల రూపాయలతో అద్భుత క్షేత్రాలుగా తీర్చిదిద్దినట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలో భక్తులు స్వచ్ఛందంగా విరాళాలతో పునర్నిర్మాణం చేసుకోవడం అభినందనీయమన్నారు. రాజకీయాలకతీతంగా భక్తులంతా కలసికట్టుగా ఆలయాన్ని పునర్నిర్మించుకోవడం సంతోషకరమన్నారు. రాష్ట్రంలో దేవాలయాలను అభివృద్ధి చేసే క్రమంలో బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి పరీవాహక ప్రాంతాల్లోని ఆలయాలను అభివృద్ధి చేయనున్నట్లు పేర్కొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
మల్కాజ్‌గిరి మునిసిపల్ కార్పొరేషన్
బోడుప్పల్ సర్కిల్-10, ఉప్పల్ జోన్

నిట్ నెం : 04/EE/బోడుప్పల్ సర్కిల్-10/MMC/టెండర్స్ /2025-26, తేది: 02.03.2026.

పనిపేరు: 1.MMC, ఉప్పల్ జోన్, బోడుప్పల్ సర్కిల్-10లో బోడుప్పల్ వార్డ్ నం.11 యొక్క తిరుమల మెడోస్ కాలనీ ప్రవేశ ద్వారం వద్ద ఎదురుగా B/s ఇంటి నం. 8-7/ఎ/1 నుండి Ext. MH వరకు ప్రస్తుతం ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైపులైన్ పునర్నిర్మించుట. 2. ఉప్పల్ జోన్, బోడుప్పల్ సర్కిల్-10 యొక్క బోడుప్పల్ వార్డ్ నం.11లో సాయి దుర్గానగర్ కాలనీ మరియు వివిధ ప్రదేశాలలో క్యాచ్ పిట్‌ల నిర్మాణం. 3. GHMC బోడుప్పల్ సర్కిల్-10లో వార్డ్ నం.10 (పీర్జాదిగూడ)లో వివిధ ప్రదేశాల వద్ద ప్రజా భద్రత కోసం గుంతలు మరియు క్యాప్‌పిట్‌లు మరమ్మతు కోసం హాజరగుట (ఫిబ్రవరి 2026 నుండి మే 2026) రీ కాల్. 4. MMC, బోడుప్పల్ సర్కిల్-10లో వార్డ్ నం.9-మేడిపల్లి వద్ద ధరణి కాలనీ, ఇ.నం.18-481-18/ఎ/1 నుండి ప్లాట్ నం.458 వరకు సిసి రోడ్డు మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లైన్ వేయుట. 5. MMC, ఉప్పల్ జోన్, బోడుప్పల్ సర్కిల్-10 యొక్క సాయిరాంనగర్ కాలనీ చెంగిచెర్ల వార్డ్ నం.12లో సాయిబాబా టెంపుల్ తూర్పువైపు నుండి Ext. MH వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైపులైన్ వేయుట. అంచనా మొత్తం : 58.00 లక్షలు. బిడ్స్ స్వీకరణకు చివరి తేదీ మరియు సమయం : 07.03.2026 మ.03.00గం. అధికారి పేరు మరియు చిరునామా: శ్రీ కె.రమేష్ బాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, బోడుప్పల్ సర్కిల్-10, MMC తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ http://www.Tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.

సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, బోడుప్పల్ సర్కిల్-10, MMC.

DIPR.NO.16289-PP/CL/ADVT/1/2025-26 తేది: 02.03.2026

IN THE COURT OF THE V SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT : HYDERABAD DISTRICT AT: HYDERABAD
O.S. NO. 557 OF 2025

Between:
Sri. Parvatneni Shekar Rao S/o P. Govind Rao ...Plaintiff/Petitioner
To,
AND
1. Sri. Chanuboyina Govindu S/o Ch. Kasulu. ...Respondent No.1
2. Gowtham Junior College, Represented by its Principal & Managing Director. ...Respondent No.2
Gowtham Junior College, Represented by its Principal & Managing Director.
Address: 10th Street, Above PNB Bank, Chikkadpally, RTC Cross Roads, New Nallakunta, Hyderabad-500020.

NOTICE

The above named Plaintiff/Petitioner had filed the above suit for recovery of money against the above Respondents No.1&2. The Hon'ble Court was pleased to order notice through paper publication in newspaper against the Respondent No.2, mentioned supra. Therefore, take the notice and appear before the Hon'ble Court on 12-03-2026, at 10:30 Am., in person or through an Advocate, failing which the matter will be decided in your absence and shall be proceeded with ex-parte and decided as per law.

(By order of the Court)

Sd/- DANDU SHARATH KUMAR
Advocate
Plot No: B-18, Ground Floor, Opposite Post Office, Vengal Rao Nagar, S.R Nagar, Ameerpet, Hyderabad-500038, Telangana State.

IN THE COURT OF THE HON'BLE V SR. CIVIL JUDGE: CITY CIVIL COURT: AT HYDERABAD.
E.P.No. 158 OF 2018
in
ABR/CF/No. 26 OF 2012

Between:-
M/s. Margadarsi Chit Fund Pvt Ltd., Mehidpatnam Branch. ...Decree Holder.
And
Mr. G Rama Krishna & Others.. ...Judgment Debtors.
To
JDR.No.4:- Mr. Deepak Kumar Bung, S/o. Mukund Das Bung, R/o. Flat No.204, Vashista Aashram Apartment H.No. 4-3-622/1-628, Tilak Road, Ram Koti, Hyderabad

TO WHOMSOEVER IT MAY BE CONCERN

In the above mentioned E.P., the below mentioned Immovable property is brought for Sale to realize the Decree Debt of Rs.12,85,617/-. Auction is going to be held on 30.03.2026 at Court premises at 10.30 A.M., Therefore, whoever is interested in purchasing the property can attend and participate in bid which is opened to one and all.

SCHEDULE OF PROPERTY BELONGING TO JDR No.4 Mr.DEEPAK KUMAR BUNG, REGISTERED VIDE SALE DEED NO.2234/2009, DT: 29.09.2009.

All that the Third Floor in the House bearing Municipal Nos.4-5-739, 4-5-740, 4-5-750/1 to 5 and 4-5-333 to 335 admeasuring 2340 Sft together with undivided share of Land 65.00 Sq. Yds equivalent to 54.34 Sq.Mtrs out of total Land area of 260.00 Sq. Yds equivalent to 217.36 Sq.Mtrs Situated at Quthbulguda, Hyderabad. Registered under SRO: Hyderabad (R.O) and bounded as follows:- North : Open to Sky/s-8-00 Wide Land, South : Open to Sky/80-00 Wide Road, East : Open to Sky/ 30-00 Wide Road, West : Staircase & Lift. The terms and conditions of the sale may be ascertained from the Bailiff of the said Court.

((BY ORDER OF THE COURT))

R. CHAKRADHAR, ADVOCATE,
H.No.6-1-295/1, PADMARAO NAGAR, HYDERABAD.

IN THE COURT OF THE PRL. JUNIOR CIVIL JUDGE. AT: MEDCHAL
E.P.No. 98 OF 2024
IN
ARC No. 147 OF 2022

Between:
The Vishakapatnam Co. Operative Bank LTD. Rep by its Branch Manager, Kukatpally Branch. ....Petitioner/DHR.
AND
1. Musuku Sabitha
2. Telagamalla Anand Kumar
R/o Flat No. 102, Plot No. 72,722, Sai Sadan, Pragathinagar, Hyderabad. .... Respondents/JDRS

పైన తెలిపిన కేసులో ప్రతివాదుల మొక్క హాజరు నిమిత్తము కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారము 16వ తేది, మార్చి నెల 2026 సంవత్సరం వాయిదా తేది నిర్ణయించబడినది. కావున ప్రతివాదులు ఆ తేదీన కోర్టుకు హాజరు కావలసినదిగా కోర్టు వారి ఉత్తర్వులు.

ఇట్లు
జాగర్లమూడి శ్రీనివాసరావు
పిటీషనరు న్యాయవాది.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, HYDERABAD (SOUTH)
ABR.CF.No: HS 229 OF 2025

BETWEEN:-
M/S MARGADARSI CHIT FUND PRIVATE LIMITED, Ameerpet BRANCH, represented by its Foreman/Branch Manager ...DISPUTANT
and
MRS. K. RAJITHA & OTHERS ...OPPONENT

1.MRS. KACHAM RAJITHA, W/O KACHAM JAGAN, D/O KYASA NANDAIAH, DOB: 18/01/1983, OCC: PARTNER, M/S JAGAN PHARMACY (PREVIOUSLY LG PHARMACY), H.NO: 1-19-71/A2/1, RUKMINPURAM, NR BHARATH PETROL BUNK, DR.A.S.RAO NAGAR, MEDCHAL-MALKAJGIRI DIST-500062, R/O: H.NO:1-4-218/36, PLOT NO.36, PANCHASHEELA ENCLAVE, KAPRA, HYDERABAD-500062.
2. MR. KACHAM JAGAN, S/O KACHAM SHANKARAIAH, DOB: 04/12/1979, OCC: PARTNER, M/S. JAGAN PHARMACY, (PREVIOUS SRI BALAJI PHARMACY), H.NO:1-19-71/A2/1, RUKMINPURAM, NR BHARATH PETROL BUNK, DR. A.S. RAO NAGAR, MEDCHAL-MALKAJGIRI DIST-500062. R/O: H.No: 1-4-218/36, PLOT NO.36, PANCHASHEELA ENCLAVE, KAPRA, HYDERABAD-500062.
3. MR. BALIDHE RAJAIAH, S/O LATE BALIDHE KRISHNA MURTHY, DOB: 15/08/1973, OCC: PROP, M/S: SRI CHANDANA ENTERPRISES, (MEDICAL DISTRIBUTOR), H.NO: 6-1-346/9C, GROUND FLOOR, NEAR MINT COMPOUND (RLY GATE), OLD CIB QUARTERS, KHAIRATABAD, HYDERABAD-500004.
4. MR. GADDAM PRAMOD REDDY, S/O LATE GADDAM GOVARDHAN REDDY, DOB:26/08/1974, OCC: PARTNER, M/S: PHOENIX ECO SOLUTIONS, H.NO: 94/2 SURVEY NO:93/97 TO 106, PANCHAVATI COLONY, BOWENPALLY, SECUNDERABAD-500011. R/O: FLAT NO.404, DIANA APARTMENTS, DHANA LAXMI COLONY, NEAR CENTER POINT, NEW BOWENPALLY, SECUNDERABAD-500011. ...Respondents/Opponents

Please take notice that the above dispute is filed against you for recovery of Rs.12,67,419-00 (Rupees Twelve Lakhs Sixty Seven Thousand Four Hundred and Nineteen Only) same posted to 10-03-2026 to your appearance before the Office of Deputy Registrar of Chits Arbitrator, HYDERABAD (SOUTH) at 3.00 p.m. If you fail to attend the Office of Deputy Registrar of Chits / Arbitrator on that day the matter will be heard and decided exparte.

// BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR //
R.CHAKARDHAR, ADVOCATE
H.No:6-1-295/1, PADMARAO NAGAR SECUNDERABAD.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, HYDERABAD (SOUTH)
ABR.CF.No: HS 234 OF 2025

BETWEEN:-
M/S MARGADARSI CHIT FUND PRIVATE LIMITED, Ameerpet BRANCH, represented by its Foreman/Branch Manager. ...DISPUTANT
and
M/S. SRINIVASA ENGINEERS & OTHERS ...OPPONENT

1.M/S. SRINIVASA ENGINEERS PRIVATE LIMITED, REP BY ITS MANAGING DIRECTOR, MR. ANUMOLU SRINIVASA RAO, S/O ANUMOLU LAKSHMI NARAYANA, DOB:02/07/1966, SITUATED AT SY.NO: 218 & 222, NEAR CHAKRIPURAM CROSS ROAD, BEHIND KLR INDUSTRIES, CHERLAPALLY, HYDERABAD-500062.
2. MR. KOLAN BALA KRISHNA, S/O KOLAN NAGABHUSHANAM, DOB: 25/12/1985, OCC: DIRECTOR, M/S. ABP ENGITECH SOLUTIONS PVT. LTD. R/O: H.NO:6-5-350, PLOT NO:29, MIG SELF FINANCE COLONY, VANASTHALIPURAM, HYDERABAD-500070.
3. MR. VELUVOLU GOPI, S/O VELUVOLU RAJENDRA PRASAD, DOB:10/06/1973, OCC: PROP. M/S. SRI SAI RAMYA ENGINEERING, SY.NO: 170, DOOLAPALLY VILLAGE, LAXMI DEVI HOTEL LEFT SIDE, HI-TENSION LANE, IDA JEEDIMETLA, HYDERABAD-500055., R/O: PLOT NO.759, FLAT NO.203, BABITHA RESIDENCY, ROAD NO.28, PADMA NAGAR PHASE-II, NEAR NIRBHAYA HIGH SCHOOL, CHINTAL, HYDERABAD-500054.
4. MR. YADLAPALLI RAMESH, S/O YADALAPALLI JAGANNADHAM, DOB: 25/06/1977, OCC: PROP, M/S. DURGA SWATHI FABRICATORS, D.NO:5-78/23, PLOT No. 87, SY.NO:285 TO 287, DOOLAPALLY ROAD, HARYANA KANTA BESIDE LANE, JEEDIMETLA, HYDERABAD-500055., R/O: H.NO:57-197, DATTATREYA NAGAR, CHINTAL, QUTHBULLAPUR(M), HYDERABAD-500054.
5. MR. ANUMOLU SRINIVASA RAO, S/O ANUMOLU LAKSHMI NARAYANA, DOB: 02/07/1966, OCC: MANAGING DIRECTOR, M/S. SRINIVASA ENGINEERS P.LTD, SY.NO: 218 & 222, CHAKRIPURAM CROSS ROAD, BEHIND K.L.R INDUSTRIES, CHERLAPALLY, HYDERABAD-500062., R/O: FLAT NO: C-502, CONCRETE INFRA, RAGHAVENDRA NAGAR, VYJAYANTHI THEATRE BACK SIDE, NACHARAM, HYDERABAD-500076. ...Respondents/Opponents

Please take notice that the above dispute is filed against you for recovery of Rs.10,94,574-00 (Rupees Ten Lakhs Ninety Four Thousand Five Hundred and Seventy Four Only) same posted to 10-03-2026 to your appearance before the Office of Deputy Registrar of Chits Arbitrator, HYDERABAD (SOUTH) at 3.00 p.m. If you fail to attend the Office of Deputy Registrar of Chits / Arbitrator on that day the matter will be heard and decided exparte.

// BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR //
R.CHAKRADHAR, ADVOCATE
H.No:6-1-295/1, PADMARAO NAGAR SECUNDERABAD.

బిజెపిలో చేరిన యువకులు

యువకులను కండువాలు కప్పి పార్టీలోని ఆహ్వానిస్తున్న అరుట్ల సురేష్

హుడాకాంప్లెక్స్, 2 మార్చి, ప్రభాతవార్త : సరూర్‌నగర్ డివిజన్ పరిధిలో యువకులు బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. డివిజన్ పరిధిలోని వెంకటేశ్వరకాలనీ, భగత్‌సింగ్‌నగర్, చెరుకుతోటకాలనీలకు చెందిన యువకులు బీజేపీ సరూర్‌నగర్ డివిజన్ యువమోర్చా అధ్యక్షుడు కొండ రాజేష్ అధ్వర్యంలో బీజేపీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు అరుట్ల సురేష్‌కుమార్ సమక్ష్యంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన యువకులకు సురేష్‌కుమార్ కాషాయ కండువాలు కప్పి అహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కట్ట చేతన్, మారగోని మనోజ్ కుమార్, శివ శంకర్, చిత్తలూరి భరత్, చిత్తలూరి గౌతమ్, అభిషేక్, కార్తీకేయ, రాకేష్‌గౌడ్, అరవింద్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా అరుట్ల మాట్లాడుతూ బీజేపీ సిద్దాంతాలు,ప్రధాని నరేంద్ర మోడీ చేసే అభివృద్ధి పనులకు అకర్షితులై యువత బీజేపీ వైపు మొగ్గు చూపుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు బెంగరబోయిన సురేష్, గజ్జల కృష్ణ, సూర్య పల్లి శ్రీకాంత్, పొన్నం బద్రి, మనోహర్, ప్రవీణ్ ఉన్నారు.

ముంపు ముపు లేకుండా చర్యలు : దేవిరెడ్డి సుదీర్‌రెడ్డి

పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సుదీర్‌రెడ్డి

హుడాకాంప్లెక్స్, 2 మార్చి, ప్రభాతవార్త : సరూర్‌నగర్ ప్రియదర్శిని పార్కు వద్ద జరుగుతున్న స్టార్మ్ వాటర్ లైన్ పనులను సోమవారం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పరిశీలించారు. స్ధానిక కాలనీ వాసులు తమ గోడును ఎమ్మెల్యే దృష్టికి తీసుకొనివెళ్లారు. ప్రస్తుత పనుల వల్ల భవిష్యత్తులో తమ ఇళ్లు మునిగిపోయే ప్రమాదం ఉందని అందోళన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే ప్రజల అస్తులకు , ప్రాణాలకు భధ్రత కల్పించేలా అవసరమైతే ప్రణాళికలో మార్పులు చేస్తామని పేర్కొన్నారు.

విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి కృషి : ప్రిన్సిపల్ మంజు రెడ్డి

సైన్స్ ఎగ్జిబిషన్‌ను తిలకిస్తున్న డైరెక్టర్ చిన్నారెడ్డి తదితరులు

మలక్ పేట ,మార్చి 2, ప్రభాతవార్త: విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలిగి తీయడానికి కృషి చేస్తున్నామని ప్రగతి డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్ కళాశాల డైరెక్టర్ ప్రిన్సిపాల్ మంజూ రెడ్డి, డైరెక్టర్ చిన్నారెడ్డి లు పేర్కొన్నారు. దిల్ షుక్ నగర్ లోని ప్రగతి డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్ కళాశాలలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ ను వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. సైన్స్ ఫెయిర్ లో విద్యార్థులు ప్రదర్శించిన పలు అంశాలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడంతో విద్యార్థులకు అన్ని అంశాలపై అవగాహన కలుగుతుందని వివరించారు. విద్యార్థులు పాఠ్యాంశాలను చదవడంతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకొని నూతన ఆవిష్కరణలను చేపట్టాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఉత్తమ అధ్యాపక బృందంతో ఆధునాతన పద్ధతిలో విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జ్యోతి, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులు ఐక్యత స్నేహభావం పెంపొందిస్తాయి : ఎంఐఎం ఫ్లోర్ లీడర్ అక్బరుద్దీన్ ఓవైసీ

మలక్ పేట, మార్చి 2, ప్రభాతవార్త : ఇఫ్తార్ విందులు ఐక్యత, స్నేహ భావాన్ని పెంపొందిస్తాయని ఎంఐఎం ఫ్లోర్ లీడర్ అక్బరుద్దీన్ ఓవైసీ, మలక్ పేట్ నియోజకవర్గం ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. అక్బర్ బాగ్ లో సీనియర్ నాయకులు ఇఫ్తెకార్ అద్దు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మతసామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ విందులు నిలుస్తాయని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలు కలిసి మెలిసి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా జరుపుకోవాలని అన్నారు. సివియర్ నాయకులు ఇఫ్తెకార్ అద్దు మాట్లాడుతూ ఇఫ్తార్ విందులు సోదర భావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్తు తరాల కోసం మూసి ప్రక్షలన చేయాలి

శాలివాహన నగర్‌లో స్థానిక పేదలతో కలిసి ప్లకార్డులతో ర్యాలీ నిర్వహిస్తున్న చెకోలెకర్ శ్రీనివాస్ తదితరులు.

మలక్ పేట మార్చి 2 ప్రభాతవార్త: భవిష్యత్తు తరాల కోసం ముసి ప్రక్షలన చేయాలని టిపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి చెకోలేకర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. ముసారాంబాగ్ డివిజన్ లోని శాలివాహన నగర్ ప్రాంతంలోని పేద ప్రజలతో కలిసి ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముసి నది ప్రక్షాళనతో హైదరాబాద్ నగరానికి మహర్దశ పట్టనుందని తెలిపారు. నగర అభివృద్ధిని అడ్డుకోవాడానికి ప్రతిపక్ష పార్టీలు తప్పుడు ఆరోపణలు చేస్తున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వానికి సహకరించడానికి ముసి పరివాహక ప్రాంత ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ నగర వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కిషన్ సింగ్, మహ్మద్ షకిల్, నాయకులు సుదర్శన్, చక్రపాణి తదితరులు పాల్గొన్నారు

నార్మల్ మదర్ డెయిరీకి త్వరలోనే పూర్వ వైభవం

-ఎన్డీడీబీతో చర్చలు సఫలం...త్వరలోనే ఒప్పందం

సమావేశంలో పాల్గొన్న చైర్మన్, సభ్యులు.

హయత్ నగర్, మర్చి 2 ప్రభాతవార్త : ఎన్డీడీబీ సహకారంతో నార్ముల్ మదర్ డెయిరీకి త్వరలోనే పూర్వ వైభవం తీసుకు వస్తామని చైర్మన్ గుడిపాటి మధు సూదన్ రెడ్డి తెలిపారు. పదేళ్లుగా నష్టాలలో కొనసాగుతున్న సంస్థను గట్టెకించాలని ముఖ్యమంత్రిని సంప్రదించగా... నిబంధనల మేరకు కో ఆపరేటివ్ సంస్థలకు ప్రభుత్వం నుండి నిధులను ఇవ్వలేమని చెప్పారన్నారు. అయితే సంస్థను నష్టాల నుండి బయట పడేసేందుకు ఎన్డీడీబీతో కుదుర్చుకునే ఒప్పందానికి సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ మేరకు మంత్రి శ్రీహరి, ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, విజయ డెయిరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, నార్ముల్ ప్రతినిధి సామ మహిపాల్ రెడ్డి లతో కూడిన బృందంతో కలిసి రెండు రోజుల క్రితం ఎన్డీడీబీ చైర్మన్ మీనేష, ఎండిఐఎల్ ప్రతినిధులతో చర్చించినట్లు తెలిపారు. ఈ క్రమంలో సంస్థ ఆర్థిక సమస్యలు, పాల ఉత్పత్తి, విక్రయలు, రైతులకు చెల్లించాల్సి న పాల బిల్లులు, ఉద్యోగుల సమస్యలపై మంత్రి తో కూడిన బృందం ఎన్డీడీబీ చైర్మన్ కు నివేదించామన్నారు. దీనిపై స్పందించిన ఎన్డీడీబీ చైర్మన్ రైతుల పాల బిల్లుల కోసం తక్షణ సహాయంగా 10 కోట్ల రూపాయలను విడుదల చేస్తామని తెలిపారు. పాలకవర్గం ద్వారా పాల సేకరణ చేయాలని, విక్రయాలను తాము చుసుకుంటా మన్నారు. అధికారుల బృందాన్ని పంపించి అన్ని సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వివరించారు. రైతులు అపోహలు పెట్టుకోవద్దని త్వరలోనే సమస్యలన్నీ పరిష్కారం అవుతాయన్నారు. కార్యక్రమంలో ఎండీ కాటిపల్లి లింగారెడ్డి, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

సర్వీస్ రోడ్ల ఆక్రమణ అక్రమ షెడ్ల తొలగింపు

జెసిబితో షెడ్లను తొలగిస్తున్న దృశ్యం

ఎల్.బి.నగర్,మార్చి2 ప్రభాతవార్త: రోడ్లను ఆక్రమించుకొని అక్రమంగా వేసిన షెడ్లను అధికారులు తొలగించారు. రోడ్డుకు ఇరువైపులా షెడ్లు నిర్మించి చిరు వ్యాపారాలు చేస్తుండడం వల్ల తరచూ ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అధికారులకు కాలనీవాసులు, వాహనదారుల నుంచి ఫిర్యాదులు అందడంతో సోమవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. కొత్తపేట బాబుజగ్జీవన్‌రామ్ భవన్ నుంచి ఓమ్ని ఆసుపత్రి సర్వీసురోడ్డు, కొత్తపేట, నాగోల్ రోడ్డులోని మహాలక్ష్మి థియేటర్ రోడ్డు పక్కన అక్రమంగా నిర్మించిన షెడ్లను చైతన్యపురి పోలీసులు, ట్రాఫిక్ పోలీసుల సహకారంతో సరూర్నగర్ సర్కిల్ టౌన్‌ప్లానింగ్ అధికారి అర్చన నేతృత్వంలో అక్రమ షెడ్లను కూల్చివేశారు. రోడ్డు పక్కన అక్రమంగా నిర్మించిన షెడ్లను బుల్డోజర్‌తో కూల్చివేసి వాటిని జిహెచ్ఎంసి అధికారులు తీసుకువెళ్లారు. నెలసరి మామూళ్లకు అలవాటు పడి చిరు వ్యాపారులను వదిలేయడం వల్లే రోజురోజుకు సర్వీస్‌రోడ్డు పక్కన వ్యాపార కేంద్రాలు పెరిగిపోతున్నాయని పరిసర కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. ఒక్కరోజు తొలగించి అధికారులు చేతులు దులుపుకుంటారని మరుసటి రోజు నుంచి చిరు వ్యాపారుల తంతు యధావిధిగా కొనసాగుతుందని కాలనీవాసులు అంటున్నారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా సర్వీసు రోడ్డును ఆక్రమించకుండా అధికారులు శాశ్వత చర్యలు చేపట్టాలని కాలనీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.కాగా మా జీవనోపాధిపై దెబ్బతీస్తున్నారని చిరు వ్యాపారులు అధికారులు తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సరూర్నగర్ టౌన్ ప్లానింగ్ అధికారి అర్చన, చైతన్యపురి ఇన్స్పెక్టర్ సైదులు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మల్లారెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

బలహీన వర్గాలకు రుణాలివ్వడంలో ఆలస్యం వద్దు : ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

నేరేడ్ మెట్ , మార్చి 2,ప్రభాతవార్త : మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన జిల్లా సలహా కమిటీ, జిల్లా స్థాయి సమీక్ష కమిటీ బ్యాంకర్ల సమావేశానికి మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరయ్యారు. సమావేశం జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మరియు అదనపు జిల్లా మెజిస్ట్రేట్ డి. విజయేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా 2026-27 సంవత్సరానికి సంబంధించిన సంభావ్య రుణ ప్రణాళిక పుస్తకాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. పేద, బలహీన వర్గాలకు బ్యాంకులు మరింత చేయూతనివ్వాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు రుణాలు సకాలంలో మంజూరు చేసి వారి ఆర్థికాభివృద్ధికి దోహదం చేయాలని బ్యాంకర్లను కోరారు. శూన్య నిల్వ ఖాతాల ద్వారా రుణాలు ఇస్తూ అదనపు రుసుములు విధించకూడదని స్పష్టం చేశారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మరియు ఇతర వెనుకబడిన వర్గాలకు వివిధ రుణ పథకాలపై విస్తృత అవగాహన కల్పించి ఆర్థిక స్వావలంబన సాధించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బ్యాంకుల వద్ద ప్రజలకు ఎదురయ్యే ఇబ్బందులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే నిలదీశారు. సమావేశంలో ప్రధాన బ్యాంకు నిర్వాహకుడు శివప్రసాద్, భారతీయ రిజర్వు బ్యాంకు సహాయ మహా ప్రబంధకుడు ఎం.జెడ్. రెహమాన్, జాతీయ వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి బ్యాంకు జిల్లా అభివృద్ధి నిర్వహణాధికారి అఖిల్ పున్నా తదితరులు పాల్గొన్నారు. వివిధ బ్యాంకుల అధికారులు, సంక్షేమ శాఖల ప్రతినిధులు, రుణాల కోసం దరఖాస్తు చేసిన లబ్ధిదారులు హాజరయ్యారు.

రాహుల్ గాంధీతో మేడ్చల్-మల్కాజిగిరి డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ కుటుంబం

బోడుప్పల్, మార్చి2 ప్రభాతవార్త; వికారాబాద్ జిల్లాలోని అనంతగిరి హిల్స్‌లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుల కోసం నిర్వహించిన శిక్షణా శిబిరం ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ తన కుటుంబ సభ్యులతో కలిసి రాహుల్ గాంధీ ని మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యక్రమాలు ,రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై చర్చించినట్లు తెలిపారు. శిక్షణా శిబిరం ద్వారా పార్టీ నాయకులకు సంస్థాగత బలోపేతం, ప్రజా సమస్యలపై పోరాట విధానాలు, ఎన్నికల వ్యూహాలపై ప్రత్యేక అవగాహన కల్పించినట్లు నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల డిసిసి అధ్యక్షులు, పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.రాహుల్ గాంధీని కలిసిన వారిలో బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, బోడుప్పల్ మాజీ సర్పంచ్ తోటకూర లక్ష్మీ వజ్రేష్ యాదవ్, తనయుడు తోటకూర శ్రావణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందేలా కృషి : చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి

ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుని గృహప్రవేశానికి హాజరైన మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి: చిత్రంలో పెత్తుల్ల ఆనంద్‌రెడ్డి, వల్లపు సుభాన్ యాదవ్ తదితరులు

సరూర్‌నగర్, మార్చి 2 ప్రభాతవార్త: అర్హులైన ప్రతి ఒక్కరికీ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి స్పష్టం చేశారు. మహేశ్వరం నియోజకవర్గం జిహెచ్ఎంసి బడంగ్‌పేట్ సర్కిల్‌లోని నాదర్‌గుల్ డివిజన్ కిందకు వచ్చే అంబేద్కర్ నగర్‌లో ఇందిరమ్మ ఇళ్ళ పథకం లబ్ధిదారుడైన వంక లింగం గృహ ప్రవేశ కార్యక్రమానికి పారిజాత హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకం ద్వారా లబ్ధిపొందినందుకు హర్షం వ్యక్తం చేస్తూ ఆమె లింగం దంపతులను అభినందించి సన్మానించారు. అనంతరం మాజీ మేయర్ మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో పేదల సంక్షేమాన్ని పాలకులు విస్మరించారనీ పేదలకు ఇళ్లు ఇవ్వలేకపోయారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇళ్ళ పథకం ద్వారా పేదలకు ఇళ్లు మంజూరు చేసి అదుకుంటున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, నాదర్‌గుల్ డివిజన్ నేత పెత్తుల్ల ఆనంద్‌రెడ్డి, స్థానిక మహేశ్వరం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వల్లపు సుభాన్ యాదవ్, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్‌రెడ్డి, బాలాపూర్ మాజీ కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు బంగారి అశోక్, మర్రి లింగారెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

టిఆర్ఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో జాతీయ విజ్ఞాన దినోత్సవం

జాతీయ విజ్ఞాన దినోత్సవంలో పేపర్ ప్రజంటేషన్ చేస్తున్న టిఆర్ఆర్ ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు

సరూర్‌నగర్, మార్చి 2 ప్రభాతవార్త: మీర్‌పేట్‌లోని టిఆర్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవం ఘనంగా జరిగింది. కాలేజీ కార్యదర్శి తీగల మోనా నితీష్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డాక్టర్ మధుసూదన్‌రావు పర్యవేక్షణలో జరిగిన జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా విద్యార్థులు పలు అంశాలపై లైవ్ డెమోన్‌స్ట్రేషన్లు, పేపర్ ప్రజంటేషన్లు విజయవంతంగా నిర్వహించారు. ఇంజనీరింగ్ రంగానికి సంబంధించి ఉపయోగపడే పలు వినూత్న ఆవిష్కరణలను విద్యార్థులు ప్రదర్శించారు. అదే వి ధంగా విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించగా పలువురు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభ కనబరిచారు. కార్యక్ర మంలో హెచ్ఓడిలు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హెల్మెట్ ప్రాణరక్షక కవచం : డిసిపి రాహుల్ రెడ్డి

నేరేడ్ మెట్ మార్చి 2,ప్రభాతవార్త : ట్రాఫిక్ నియమాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ట్రాఫిక్ డీసీపీ రాహుల్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం "అరైవ్ అలైవ్ రోడ్ సేఫ్టీ (హెల్మెట్ బ్యాంక్) కార్యక్రమం నిర్వహించారు. నేరేడ్మెట్‌లోని మల్కాజ్గిరి సీపీ కార్యాలయం సమీపంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డీసీపీ రాహుల్ రెడ్డి మాట్లాడుతూ..రోడ్డు ప్రమాదాల్లో తల గాయాలే ఎక్కువ ప్రాణనష్టాలకు కారణమవుతున్నాయి. హెల్మెట్ ధరించడం ద్వారా ప్రమాద తీవ్రతను గణనీయంగా తగ్గించవచ్చు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్‌ను అలవాటుగా మార్చుకోవాలి. ఇది చట్టపరమైన బాధ్యత మాత్రమే కాకుండా వ్యక్తిగత భద్రతకు అత్యంత అవసరం" అని పేర్కొన్నారు. హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులను ఆపి, ట్రాఫిక్ నిబంధనలు వివరించి, వారికి హెల్మెట్లు అందజేశారు. డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండడం, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ప్రతి పౌరుడి బాధ్యత అని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ట్రాఫిక్ లక్ష్మి, ఎ సి పి చంద్రశేఖర్ రెడ్డి,ట్రాఫిక్ సీఐ నరసింహాతో పాటు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు

ప్రాపర్టీ ట్యాక్స్ పరిష్కార కార్యక్రమం

తుర్కయంజాల్ మార్చి2,ప్రభాతవార్త ఆస్తి పన్ను, వాణిజ్య పన్ను చెల్లింపు యజమానులు తమ సమస్యలను పరిష్కరిం చుకోవాలని ఆదిభట్ల సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సత్యనారా యణ రెడ్డి అన్నారు. సర్కిల్ కార్యాలయంలో ప్రాపర్టీ ట్యాక్స్ పరిష్కారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాపర్టీ ట్యాక్స్ కి సంబంధించి పన్ను చెల్లింపు దారులు దరఖాస్తులను అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ప్రతి ఆదివారం సర్కిల్ కార్యాలయంలో ప్రాపర్టీ ట్యాక్స్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. మార్చి నెల ఆర్థిక సంవత్సరం కావడంతో మార్చి 31వ తేదీ లోపు ప్రజలు తమ ఇంటి పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ శ్రీనివాసులు,టీఐ స్వామి, భానుమతి,కంప్యూటర్,ఆపరేటర్లు, పాల్గొన్నారు

ఎమ్మెల్యేను కలిసిన కాప్రా ప్రెస్ క్లబ్ ప్రతినిధులు

ఎమ్మెల్యేను కలిసిన కాప్రా ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం.

కుషాయిగూడ, మార్చ్ 2, ప్రభాతవార్త. పాత్రికేయుల సంక్షేమానికి అండగా ఉంటామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు.నూతనంగా ఎన్నికైన జిహెచ్ఎంసి కాప్రా ప్రింట్ మీడియా ప్రధాన పత్రికల ప్రెస్ క్లబ్ ప్రతినిధులు సోమవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. పాత్రికేయుల అభ్యున్నతికి తన సంపూర్ణ తోడ్పాటును అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాప్రా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు లయన్ వడ్లోజు జ్యోతిర్మయాచారి, ప్రధాన కార్యదర్శి ఆదిమూలం శ్రీనివాస్, కోశాధికారి వట్టిపల్లి సురేష్, ఉపాధ్యక్షులు పలుగుల పవన్, లక్కిడి బాల్ రెడ్డి, కార్యనిర్వహణ కార్యదర్శి గడ్డమీది బాలరాజు గౌడ్, కార్యదర్శి రోజా రాణి తో పాటుగా క్లబ్ సలహాదారులు, కమిటీ ప్రతినిధులు చంద్రమోళి, కేసీ మోహన్, గ్యాస్ అని సత్యనారాయణ, కడియాల రమేష్, శ్రీనివాసరావు, ఉల్లోజు శ్రీనివాస్, వేముల శంకర్, సహదేవా చారి, నర్సింగ్ గౌడ్, గుమ్మడి హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి : రఘుమారెడ్డి

విద్యార్థులకు స్టేషనరీ సామాగ్రి అందజేస్తున్న నల్ల రఘుమారెడ్డి

సైదాబాద్, మార్చి 2 ప్రభాతవార్త: అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులు కష్టపడి చదువుతూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయం మాజీ ఛైర్మన్ నల్ల రఘుమారెడ్డి అన్నారు. రాబోయే వార్షిక పరీక్షలను దృష్టిలో పెట్టుకుని కర్మన్‌ఘాట్‌లోని జడ్పిహెచ్ఎస్ విద్యార్థులకు సోమవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో నల్ల రఘుమారెడ్డి స్టేషనరీ సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పద్మ, నాయకులు అనసూయ, శ్రీనివాస్‌రెడ్డి, గోపాల్ ముదిరాజ్, కిరణ్ కుమార్, తిరుమలేష్, నిషికాంత్‌రెడ్డి, బాలకృష్ణ, గూడూరు గౌతంరెడ్డి, నితీష్, రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎస్‌వి కాలనీ నూతన అధ్యక్షుడిగా చల్ల అమృతారెడ్డి

ఎస్‌వి కాలనీ నూతన కార్యవర్గంతో అధ్యక్షుడు అమృతా రెడ్డి

సైదాబాద్, మార్చి 2 ప్రభాతవార్త: చంపాపేట డివిజన్‌లోని ఎస్‌వి కాలనీ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎస్‌వి కాలనీ అధ్యక్షుడిగా చల్ల అమృతారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా శాగ నర్సిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా బి.బాలస్వామి, కోశాధికారిగా సి.అనంతరెడ్డి, గౌరవ సలహాదారుడిగా టి.విశ్వనాథం, సంయుక్త కార్యదర్శులుగా వై.దేవేందర్‌రెడ్డి, డి.నర్సింహారెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శులుగా జె.వెంకట్‌రెడ్డి, సి.రామేశ్వర్‌రావులు ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం అధ్యక్షుడు అమృతారెడ్డి మాట్లాడుతూ అధికారులు, ప్రజా ప్రతినిధుల సహకారంతో కాలనీలోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. కాలనీలోని పార్కు సమస్యను అందరి సహకారంతో సమన్వయంతో పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు.

ఫాగింగ్ వాహనాన్ని ప్రారంభించిన పరమేశ్వర్ రెడ్డి

మల్లాపూర్‌లో ఫాగింగ్ మిషన్‌ను ప్రారంభిస్తున్న మందముల పరమేశ్వర్ రెడ్డి

నాచారం, మార్చి 2 ప్రభాతవార్త : మల్లాపూర్ డివిజన్‌లో దోమలు విపరీతంగా పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు వారల విజయ్ రెడ్డి ప్రత్యేక చర్యలు చేపట్టారు. దోమల నివారణ కోసం స్వంతంగా ఫాగింగ్ మిషన్ ను ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ ఫాగింగ్ మిషన్ వాహనాన్ని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రె స్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ప్రారం భించారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న విజయ్ రెడ్డిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు కప్పర సాయి కిరణ్ గౌడ్, పీజీ సుదర్శన్, బెల్లం గట్టయ్య, దంతూరి రాజు, కోయగూర బాలరాజ్, జెమిలా బేగం, బెల్లం శ్రీను, పార్వతులు, జానీ భాయ్, టిల్లు ముదిరాజ్, నిక్కీ, శైలజ, లావణ్య, వారాల కమలాకర్ రెడ్డి, శంకర్ గౌడ్, యాకుబ్ పాషా, నరసింహ, శ్రీనివాస్ గౌడ్, ప్రదీప్, ప్రతాప్ రెడ్డి తదితర మల్లాపూర్ డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

వీధి వ్యాపారులతో ట్రాఫిక్ జాం ప్రజావాణిలో ఫిర్యాదు



ప్రజావాణిలో కృష్ణకుమారికి ఫిర్యాదు అందజేస్తున్న గట్ల రవీంద్ర

ఎల్.బి.నగర్,మార్చి 2 ప్రభాతవార్త: వీధి వ్యాపారులు వందల సంఖ్యలో రోడ్లపై తోపుడు బండ్లు ఏర్పాటు చేయడం వల్ల సర్వీస్‌రోడ్డు పూర్తిగా రద్దీగా మారాయని కాంగ్రెస్ పార్టీ బీసీ విభాగం రాష్ట్ర నాయకుడు గట్ట రవీంద్ర(హైటెక్ రాము) పేర్కొన్నారు. ఆర్కేపురం డివిజన్ బాబుజగ్జీవన్‌రామ్ భవన్ నుంచి చైతన్యపురి వరకు ఉన్న సర్వీస్‌రోడ్డులో తోపుడు బండ్లు ఏర్పాటు చేయడం వల్ల ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుందని సోమవారం ఎల్బీనగర్ జోన్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జాయింట్ కమిషనర్ కృష్ణకుమారికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 9వ తేదీన కూడా సరూర్‌నగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బోనగిరి శ్రీనివాస్‌కు కూడా ప్రజావాణి కార్యక్రమంలో వినతి పత్రం ఇవ్వడం జరిగిందని, అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టలేదు అన్నారు. సర్వీస్‌రోడ్డుతో పాటు నాగోలు, కొత్తపేట మహాలక్ష్మి, ఓమ్ని ఆసుపత్రి రోడ్డులో తెల్లవారుజాము నుంచి ఉదయం 9:30 గంటల వరకు వందలాది పండ్ల వాహనాలు రోడ్డుపైనే వ్యాపారాలు చేస్తు న్నారని ఫిర్యాదులో తెలిపారు. ట్రాఫిక్ సమస్య తలెత్తుతుం డడంతో ఇంటర్ విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకోలేక పోతున్నారని వారి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజావాణిలో విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.

ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన మాజీ డిప్యూటీ మేయర్

ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ డిప్యూటీ మేయర్ దంపతులు

తార్నాక, మార్చి 2 ప్రభాతవార్త : రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని గ్రేటర్ హైదరాబాద్ నగర మాజీ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి తన భర్త, టిటియూసీ రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి తో కలిసి తార్నాకలోని తమ నివాసంలో ముస్లిం సోదరుల కోసం ఘనంగా ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తార్నాక డివిజన్‌కు చెందిన ముస్లిం సోదరులు, యువకులు, పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని రంజాన్ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందును స్వీకరించారు. ఈ సందర్భంగా మోతే శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ రంజాన్ మాసం త్యాగం, సహనం, మానవత్వం, సౌభ్రాతృత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముస్లిం సోదరులు శ్రీలత శోభన్ రెడ్డి, శోభన్ రెడ్డిలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి సేవాభావాన్ని కొనియాడారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో సామరస్యాన్ని, ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని అభిప్రాయపడ్డారు.

ఎంబిబిఎస్ విద్యార్థులకు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చేయూత



ఎంబిబిఎస్ విద్యార్థులకు చెక్‌లు అందజేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, డిసి రాజు తదితరులు

ఉప్పల్, మార్చి 2 ప్రభాతవార్త : ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన పలువురు ఎంబీబీఎస్ విద్యార్థులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేయూత అందించారు. ఈ మేరకు సోమవారం ఉప్పల్ సర్కిల్ కార్యాలయంలో డిప్యూటి కమిషనర్ గోదుమల రాజు చేతుల మీదుగా సుమారు 11 మంది విద్యార్థులు రూ.6లక్షల చెక్‌లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఎంబిబిఎస్ చదువుతున్న ప్రతి ఒక్కరికి తన వంతు చేయూత అందిస్తున్నామని తెలిపారు. విద్యే భవిష్యత్తుకు బాటలు వేసే ప్రధాన ఆయుధమని పేర్కొన్నారు. వైద్య విద్య అభ్యసిస్తూ భవిష్యత్తులో సమాజానికి సేవ చేసే వైద్యులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

శ్రీ శక్తి కాలనీకి రూ.40లక్షల నిధులు మంజూరు : ఎంపీఆర్

ఉప్పల్ శ్రీ శక్తి కాలనీ నేతలకు నిధుల మంజూరు పత్రాలు అందజేస్తున్న కాంగ్రెస్ ఇంచార్జీ ఎం.పరమేశ్వర్‌రెడ్డి

ఉప్పల్, మార్చి 2 ప్రభాతవార్త : ఉప్పల్ డివిజన్ పరిధిలోని శ్రీ శక్తి కాలనీలో సీసీ రోడ్ల మరమ్మతులకు రూ.40లక్షల నిధులు మంజూరు చేయించినట్లు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందముల పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం కాలనీ నేతలకు నిధుల మంజూరు పత్రాలను అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఉప్పల్ డివిజన్‌కు మరోసారి భారీగా నిధులు రాబట్టినట్లు తెలిపారు. మల్కాజిగిరిలోనే ఉప్పల్ డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ప్రజల కోసం పనిచేసే వారికి తగు గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశక్తి కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు సి శ్రీనివాసులురెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వరుణ్ కుమార్, ఉపాధ్యక్షుడు ఈ శంకరయ్య, ప్రధాన కార్యదర్శి టి కమలాకర్, రాజు, వెంకట సుబ్బారావు, సిహెచ్ ప్రకాష్ రావు, మామిండ్ల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

కోటి రూపాయలతో బాక్స్‌డ్రైనేజీ పనులు

బాక్స్ డ్రైనేజీ పనులను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్

మల్కాజిగిరి మార్చి2, ప్రభాతవార్త వర్షాకాలంలో కాలనీలు జలమయం కాకుండా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు రాజ శ్రీనివాస్ నగర్ , వెంకటాద్రి నగర్ లో కోటి రూపాయల నిధులతో బాక్స్ డ్రైనేజీ పనులు ప్రారంభించినట్లు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ తెలిపారు. కాలనీవాసుల సమస్యలను మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు దృష్టికికి తీసుకు వెళ్ళడంతో కోటి రూపాయలు నిధులను మంజూరు చేయించడం జరిగిందన్నారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి ఆదేశాల మేరకు సోమవారం కాలనీవాసులతో కలిసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ బాక్స్ డ్రైనేజీ పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో నాయకులు ప్రవీణ్ కుమార్ పివి సత్యనారాయణ శ్రీ రాజు శ్రీకాంత్ యాదవ్ రాజు వినయ్ తో పాటు కాలనీవాసులు వెంకటేశ్వరరావు వినయ్ లక్ష్మణరావు లవకుమార్ పాపయ్య తదితరులు పాల్గొన్నారు . కాలనీలో సమస్యలను పరిష్కరించడం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి కాలనీవాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు